జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 16 సంచిక 31 విశాఖపట్నం శనివారం 23 సెప్టెంబరు 2023 8 పేజీలు వెల : 5.00

**కావలెను**

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి**

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్టీ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

# రెండోరోజు అదే తీరు..

## శాసనసభలో కొనసాగిన సస్పెన్షన్లు

## స్పీకర్ పోడియం చుట్టుముట్టిన టిడిపి సభ్యులు

## మార్షల్స్‌తో తోపులాట.. స్కిల్ స్కామ్‌పై ప్రారంభమైన చర్చ



అమరావతి :శాసనసభలో రెండో రోజు శుక్రవారం కూడా సస్పెన్షన్ల పర్వం కొనసాగింది. శుక్రవారం సభలో వీడియోలు తీయడంతో టిడిపి సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, బెందాళపు అశోక్‌లను ఈ సెషన్ అయ్యే వరకు స్పీకర్ తమ్మినేని సీతారామ్ సస్పెండ్ చేశారు. విజిల్స్ ఊదడంతో నిమ్మల రామానాయుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వెలగపూడి రామకృష్ణలను ఒక రోజు సస్పెండ్ చేశారు. సస్పెండయిన సభ్యులను బయటకు పంపే క్రమంలో మార్షల్స్‌కు , టిడిపి సభ్యులకు మధ్య స్వల్ప తోపులాట జరిగింది. అనంతరం మిగిలిన టిడిపి సభ్యులు కూడా సభ నుంచి నిష్క్రమించారు. టిడిపి సభ్యులు సభ నుండి వెళ్లిన తరువాత స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో చోటుచేసుకున్న అవినీతిపై అధికారపక్ష సభ్యులు చర్చను ప్రారంభించారు. అంతకు మందు సభ ప్రారంభమైన వెంటనే టిడిపి సభ్యులు చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, సైకో పాలన పోవాలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ స్పీకర్ పోడియాన్ని చుట్టిముట్టారు. పోడియంపైకి వెళ్ళి నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి జోక్యం చేసుకుంటూ ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపేందుకు అనేక మార్గాలున్నాయని, టిడిపి సభ్యులు వయస్సుకు తగ్గ ప్రవర్తన కాకుండా అల్లరి చేస్తున్నారని, నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని, నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ వారికేమి కావాలో స్పష్టంగా చెప్పకుండా సభకు అంతరాయం కలిగించడం మంచిది కాదన్నారు. ఇది అసెంబ్లీ అని, టిడిపి ఆఫీసు కాదన్నారు. చంద్రబాబు స్కిల్ స్కామ్‌పై చర్చిద్దామని, చర్చలో మాట్లాడాలంటే అది వదిలిపెట్టి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చేతులు కట్టుకుని కూర్చోమన్నారు. (మిగతా 5లో..)

# నేటి నుండే ఆసియా క్రీడలు..

## ఫ్లాగ్ బేరర్లుగా హర్మన్‌ప్రీత్ సింగ్, లవ్లీనా



హాంగ్జూ(చైనా): అతిపెద్ద క్రీడా పోటీల్లో ఒకటైన ఆసియా గేమ్స్ నేటినుంచి ప్రారంభం కానున్నాయి. చైనాలోని హాంగ్జౌ వేదికగా 19వ ఆసియా క్రీడలు 23న ప్రారంభమై.. అక్టోబర్ 8న జరిగే ముగింపు వేడుకలతో ముగియనున్నాయి. భారత్‌నుంచి ఈసారి అత్యధికంఖ్యలో 655మంది అథ్లెట్లు బరిలోకి దిగనున్నారు. మొత్తం 61 క్రీడాంశాల్లో 481 స్వర్ణ పతకాలకు పోటీలు జరుగుతుండగా.. భారత్ నుంచి 41 క్రీడాంశాల్లో బరిలోకి దిగుతున్నారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శించిన వారు 2024 పారిస్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధిస్తారు. షెడ్యూల్ ప్రకారం 2022లోనే ఈ పోటీలు జరగాల్సి ఉన్నా.. కోవిడ్19 కారణంగా ఈ ఏడాది జరుగుతున్నాయి. 2018లో జకార్తా వేదికగా జరిగిన ఆసియా క్రీడల్లో భారత్ 70 పతకాలతో 8వ స్థానంలో నిలువగా.. ఈసారి పతకాల్లో సెంచరీ కొట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది.

హాంగ్జూ వేదికగా శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. సెప్టెంబర్ 23న ప్రారంభమై.. అక్టోబర్ 8న జరిగే ముగింపు వేడుకలతో ముగియనున్నాయి. చైనాలోని 56 వేదికల్లో ఈసారి ఆసియా క్రీడలు జరగనున్నాయి. ప్రారంభోత్సవ వేడుకల్లో భారత బృందానికి పురుషుల హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, మహిళా బాక్సర్ లవ్లీనా బోర్గొహైన్ త్రివర్ణ పతకాన్ని చేబూని అందరికంటే ముందు నడవనున్నారు. ఈ క్రీడల్లో భారత్‌నుంచి తొలిసారి 655మంది అథ్లెట్లు పాల్గొనున్నారు. జావెలిన్ త్రో, హాకీ, క్రికెట్, టెన్నిస్, వెయిట్‌లిఫ్టింగ్, బ్యాడ్మింటన్‌లో ఈసారి భారత్‌కు స్వర్ణ పతకాలు దక్కడం ఖాయం. అధికారికంగా నేటినుంచి అన్ని క్రీడాంశాలు ప్రారంభమవుతున్నా.. వాలీబాల్, క్రికెట్, ఫుట్‌బాల్, బీచ్‌వాలీబాల్ తదితర క్రీడాంశాలు 19నుంచే జరుగుతున్నాయి. (మిగతా 5లో..)

# సిఐడి కస్టడికి బాబు..

## రిమాండ్ పొడిగింపు

## ఎసిబికోర్టు ఆదేశం

## క్వాష్ పిటిషన్ కొట్టేసిన హైకోర్టు



అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ అయి జ్యూడిషియల్ రిమాండ్‌లో వున్న తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రెండు రోజుల పాటు సిఐడి కస్టడికి ఎసిబి కోర్టు అనుమతించింది. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం ఆదేశాలు జారీ చేసింది. ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలని సిఐడి కోరగా రెండు రోజుల విచారణకు న్యాయమూర్తి అనుమతించారు. రాజమహేంద్రవరం జైలులోనే బాబును విచారించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. విచారణ అధికారుల పేర్లు ఇవ్వాలని, న్యాయవాదుల సమక్షంలో విచారణ చేయాలని ఆదేశించారు. ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విచారణకు అనుమతించారు. విచారణ జరుపుతున్న విడియోలు, ఫోటోలు విడుదల చేయకూడదని పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం కస్టడి ముగిసిన తరువాత వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు హాజరు పరచాలని ఆదేశించారు. అంతకుముందు బాబు రిమాండ్‌ను రెండు రోజుల పాటు పొడిగిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై తీర్పు వెలువడనుండటంతో కస్టడి పిటిషన్‌పై తీర్పును మధ్యాహ్నం 2.30 గంటలకు ఎసిబికోర్టు న్యాయమూర్తి వాయిదా వేశారు. (మిగతా 5లో..)



## 434 స్టాఫ్ నర్సుల భర్తీకి నోటిఫికేషన్..

### అక్టోబర్ 5 దరఖాస్తుల స్వీకరణకు చివరీ తేదీ

అమరావతి, : కాంట్రాక్ట్ ప్రాతిపదికన రాష్ట్రంలోని నాలుగు జోన్ల పరిధిలో 434 మంది స్టాఫ్ నర్సుల భర్తీకి పబ్లిక్‌హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ వి.రామిరెడ్డి నోటిఫికేషన్ జారీ చేశారు. జోన్-1లో 186, జోన్-2లో 220, జోన్-3లో 34. జోన్-4లో 94 పోస్టుల్ని భర్తీ చేయనున్నారు. ఖాళీల సంఖ్యను డిపార్ట్ వెంట్ అవసరాలన్ని బట్టి పెంచడం లేదా తగ్గించడం జరుగుతోందని నోటిఫికేషన్లో పేర్కొన్నారు. జనరల్ నర్సింగ్ అండ్ మిడ్ వైఫరీ మరియు బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకొనేందుకు అర్హులు. దరఖాస్తు ప్రొఫార్మాజ హెచ్‌టీటీపీ://సీఎఫ్ డబ్ల్యూ.ఏపీ.ఎన్ఐసి.ఇన్ పోర్టల్‌లో అందుబాటులో ఉంచారు.ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తుల్ని అక్టోబర్ 5 తేదీ సాయంత్రం 5 గంటల లోపు జోన్ల వారీగా నిర్దేశించిన విశాఖపట్నం, రాజమహేంద్రవరం, గుంటూరు, కడప రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ కార్యాలయాల్లో అందజేయాల్సిం దిగా హెల్త్ డైరెక్టర్ సూచించారు. ఏపీ సబార్డినేట్ సర్వీసెస్ రూల్స్ ప్రకారం ఎస్సీ, ఎస్టీ,బీసీ,మహిళా, వికలాంగ, ప్రతిభావంతులైన క్రీడాకారులకు, మాజీ సైనికులకు రిజర్వేషన్లు వర్తిస్తాయన్నారు. (మిగతా 5లో..)

# మరికొన్ని రోజులు ఢిల్లీ లోనే లోకేష్



ఢిల్లీ: మరికొన్ని రోజులు ఢిల్లీలోనే ఉండాలని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్ణయం తీసుకున్నారు. ఈరోజు సాయంత్రం లోకేష్. రాజమండ్రికి తిరిగి రావాలి అనుకున్నారు. కాగా హైకోర్టులో టీడీపీ అధినేత చంద్రబాబు క్వాష్ పిటిషన్ కొట్టివేయడంతో పరిణామాలు వేగంగా మారిపోయాయి.సుప్రీం కోర్టులో న్యాయ పోరాటానికి సిద్ధం అయిన నేపథ్యంలో మరికొన్ని రోజులు ఢిల్లీలోనే ఉండాలని లోకేష్ నిర్ణయం తీసుకున్నారు. ఎప్పటికప్పుడు న్యాయవాదులతో లోకేష్ సంప్రదింపులు చేస్తున్నారు. సుప్రీంకోర్టులో వేయాల్సిన పిటిషన్, తదితర అంశాలపై న్యాయవాదులతో లోకేష్. చర్చిస్తున్నారు.

# ఎన్డీఏ కూటమిలో చేరిన జేడీ(ఎస్)..

## అమిత్ షా, నడ్డాను కలిసిన కుమారస్వామి



న్యూఢిల్లీ: కర్ణాటకకు చెందిన జనతాదళ్ (సెక్యులర్) - జేడీ(ఎస్), బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ)లో చేరింది. జేడీ(ఎస్) సీనియర్ నేత, కర్ణాటక మాజీ సీఎం హెచ్‌డీ కుమారస్వామి శుక్రవారం ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిశారు. వచ్చే ఏడాది జరుగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏతో కలిసి పోటీ చేయడం, జేడీ(ఎస్)కు సీట్ల కేటాయింపుపై వారితో చర్చించారు.కాగా, ఎన్డీఏ కూటమిలో జేడీ(ఎస్) చేరినట్లు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలిపారు. హెచ్‌డీ కుమారస్వామితో కలిసి ఉన్న ఫొటోలను ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'జాతీయ ప్రజాస్వామ్య కూటమిలో భాగంగా ఉండాలని జేడీ(ఎస్) నిర్ణయం తీసుకున్నందుకు నేను సంతోషిస్తున్నా. వారిని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాం. ఎన్డీఏతోపాటు 'నవ భారతదేశం, బలమైన భారతదేశం' కోసం ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతను ఇది బలపరుస్తుంది' అని పేర్కొన్నారు.మరోవైపు జేడీ(ఎస్) చీఫ్ హెచ్‌డీ దేవెగౌడ గత వారం మీడియాతో మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏతో కలిసి వెళ్లేందుకు ఢిల్లీలోని బీజేపీ సీనియర్ నాయకులతో చర్చలు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ నిర్ణయం మళ్ళీ ప్రధాని కావడానికి కాదని, తన పార్టీని కాపాడుకునేందుకే అని చెప్పారు.

**ఆహ్వానము**

కొత్త రాజకీయ పార్టీ

పూలే అంబేద్కర్ ఆశయ సాధన కొరకు త్వరలో ఏర్పాటు

====

25 పార్లమెంట్ నియోజకవర్గాల్లో కమిటీలు &

రాష్ట్ర కమిటీ సభ్యుల సమావేశం

23 -09- 2023,

ఉదయము 10 గంటలకు

మాస్టర్ కి టీవీ ఛానల్ ఆఫీస్

రాఘవయ్య పార్క్ ఎదురుగా

విజయవాడ

డా. శివ భాగ్యారావు బహుజన్

IRS - vrs

నేషనల్ చైర్మన్

# మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు పరచాలి..

## పార్స్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు




విజయవాడ, ప్రజా పాలన, సెప్టెంబర్ 22 : లోక్ సభ లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ కె.శివ భాగ్య రావు ఐఆర్ఎన్, విఆర్ఎన్ మాట్లాడుతూ ఈ దేశం జనాభాలో సగభాగం ఉన్న మహిళలు, అనేక రాష్ట్రాల్లో పంచాయతీరాజ్ సంస్థల్లో 50% కంటే ఎక్కువగా ఉండటంతో స్థానిక సంస్థలకు మెరుగైన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మహిళారిజర్వేషన బిల్లునుజాప్యంలేకుండాఅమలు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మణిపూర్‌లో మహిళలను వివస్త్రను చేసి, సామూహిక అత్యాచారం చేసి, హత్య చేసినప్పుడు, బిజెపి ప్రభుత్వం మహిళలపై ప్రేమ చూపలేదు. దేశం గర్వించదగ్గ మల్లయోధులను బిజెపి నాయకుడైన ఫెడరేషన్ అధ్యక్షుడు వేధించినప్పుడు కూడా మహిళలపై ప్రేమ కనిపించలేదు. ఉన్నావ్, కత్వా, హత్రాస్‌లలో మహిళా సాధికారతపై బిజెపికి ఉన్న వైఖరి అర్థం అవుతుంది అని విమర్శించారు. మోడీ ప్రభుత్వం మహిళా బిల్లును తీసుకొచ్చింది మహిళలకు సాధికారత సాధించాలనే తపనతో కాదని ఓట్లు సీట్ల రాజకీయం కోసమేనని ఆయన అన్నారు . 2024 సార్వత్రిక ఎన్నికల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు అందుబాటులో ఉండవు. షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలకు రిజర్వ్ చేయబడిన సీట్లలో దాదాపు మూడింట ఒక వంతు మహిళలకు కేటాయించాలని కూడా బిల్లు ఆదేశించింది. ప్రతిపక్షాలు ఇతర వెనుకబడిన తరగతుల మహిళలకు అంతర్గత కోటాను డిమాండ్ చేస్తున్నాయి, అయితే దీనిని అమలు చేయడంలో జాప్యం చేయడానికి దీనిని సాకులుగా ఉపయోగించే అవకాశం ఉందని, ఇది చట్టంగా కేవలం మహిళల రాజకీయ ప్రాతినిధ్యం కోసం టోకెనిజం కాకుండా ఉండేలా ప్రతిపాదనలను రూపొందించాలని, అట్టడుగు స్థాయిలో ఉన్న స్త్రీలు ఇంట్లో పితృస్వామ్య మనస్తత్వాల నుండి తమ అధికారిక విధులను సీరియస్‌గా తీసుకోకపోవడం వరకు అన్ని రకాల అడ్డంకులను ఎలా అధిగమించారనే దానిపై పాఠాలు నేర్చుకోవాలన్నారు . మహిళలు అనేక అంశాల మీద పోరాడుతున్నారని, విద్యలో అసమాన ప్రతిభ కనబరుస్తున్నారని ఆయన అన్నారు. భారతదేశ మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్యం అత్యల్పంగా 24% గా ఉందని , ప్రారంభంలోనే మహిళలకు ఓటు హక్కు కల్పించిన భారతదేశం, మహిళలకు మెరుగైన రాజకీయ ప్రాతినిధ్యాన్ని కల్పించే విషయంలో వెనుకడుగు వేయకూడదన్నారు . మహిళా బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి దాదాపు మూడు దశాబ్దాల తర్వాత లోక్‌సభలో ఆమోదించడానికి స్వాగతించిన ఆయన దీన్ని తక్షణమే అమలయ్యే బాధ్యత కూడా ఈ ప్రభుత్వం తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేదంటే ఈ ప్రభుత్వ చితశుద్ధిని అనుమానించవలసి వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది చివరకు రాజకీయ అద్దాన్ని పగలగొట్టవచ్చు. మహిళా పార్లమెంటు సభ్యులు లోక్‌సభలో 15% మంది మాత్రమే ఉండటంతో, రాజకీయ ప్రాతినిధ్యం లో లింగ అసమానత స్పష్టంగా మరియు ఆందోళనకరంగా ఉందన్నారు. కొత్త సంసద్ భవన్‌లో ప్రవేశపెట్టిన మొదటి బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందడం అభినందనీయమన్నారు. కానీ, అది డీలిమిటేషన్ మరియు జనగణన రెండు అంశాలతో ముడి పెట్టడం దురదృష్టకరమన్నారు. ఈ మహిళా బిల్లు రాబోయే ప్రభుత్వం త్వరగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటారని ఆకాంక్షించారు .

## రాష్ట్రస్థాయి సెమినార్ కు ఎంపి కైన ఇంకొల్లుమండల విద్యార్థిని



చీరాల, సెప్టెంబర్ 22, ప్రజాపాలన : బాపట్ల జిల్లా స్థాయి లో నిర్వహించిన సైన్స్ సెమినార్ లో, పర్చూరు నియోజక వర్గం, ఇంకొల్లు మండలం గంగవరం ఎస్.వి.కె.స్కూల్ విద్యార్థి ని అంకిత విశేష ప్రతిభ కనబరిచి, ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్రస్థాయి సెమినార్ కు ఎంపి కయింది. చిరుధాన్యాలు పౌష్టికాహారమా?లేక ఆహార వ్యామోహమా? అనే అంశంపై, బాపట్ల జిల్లా స్థాయిలో, బాపట్ల ఎ.బి. ఎం. స్కూల్లో సైన్స్ సెమినార్ ను నిర్వహించగా, ఈసెమినార్‌కు బాపట్ల జిల్లా లోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు హాజరైయ్యారు. వీరిలో ఇంకొల్లు మండలం గంగవరం ఎస్.వి.కె.హైస్కూలు విద్యార్థిని పి.అంకిత ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. కర్లపాలెం మండలం, చింతాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి.శైలుశ్రీ ద్వితీయ స్థానంలో నిలువగా, అద్దంకి ప్రభుత్వ బాలికలఉన్నత పాఠశాలకు చెందిన కె.షణ్ముఖప్రియ తృతీయ స్థానంలో నిలిచింది.జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని, ఈనెల 25న విజయవాడలో జరిగే రాష్ట్రస్థా యి సెమినార్‌కు హాజరుకానుందని అధికారులు తెలిపారు. బహుమతులు పొందిన విద్యార్థులను, బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి పివిజే రామా రావు, బాపట్ల మండల విద్యాశాఖ అధికారులు నిరంజన్, డి. ప్రసాదరావు, జిల్లా సైన్స్ అధికారి ఎండి సాదిక్ అభినందించారు.

# ముసునూరులో స్పెషల్ గ్రీవెన్స్ డే



నూజివీడు, సెప్టెంబర్ 22, ప్రజాపాలన ప్రతినిధి: మారుమూల గ్రామాలలోని ప్రజల సమస్యలకు పరిష్కారం అందించడమే 'జగనన్నకు చెబుదాం.. ' స్పందన కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. నూజివీడు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన ముసునూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ హైస్కూల్ లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ జిల్లా అధికారులతో కలిసి శుక్రవారం నిర్వహించిన 'జగనన్నకు చెబుదాం.. 'మండల స్థాయి స్పందన కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ముసునూరు మండలంలోని చింతలవల్లి, కాట్రేనిపాడు, ముసునూరు, గోపవరం, చిల్లబోయినపల్లి, రమణక్కపేట, గోగులంపాడు, గుళ్లపూడి, చెక్కపల్లి, తదితర గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు స్పందన కార్యక్రమంలో తమ సమస్యలను కలెక్టర్ కు తెలియజేసారు. సమస్యలపై అక్కడే ఉన్న జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడి వాటిల్లో అధిక శాతం సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం అయ్యేలా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ స్పందన ధరఖాస్తులలో అధిక శాతం గ్రామాల నుండే అందుతున్నాయని, అందుకే ప్రజలకు మరింత వీలుగా ఉండేలా ప్రజల వద్దకు స్పందన కార్యక్రమాన్ని తీసుకువెళుతున్నామన్నారు. స్పందనలో ప్రజల సమస్యలను తెలుసుకోవడంతో పాటు, వాటికి నాణ్యమైన పరిష్కారం అందించేందుకు అధికారులు కృషి చేస్తున్నారన్నారు. శుక్రవారం జరిగిన స్పందనలో 225 దరఖాస్తులు అందాయని కలెక్టర్ చెప్పారు. గుడిపాడు గ్రామానికి చెందిన అందలపు నాగభూషణం తన తాతగారైన మందలపు చిన పేరయ్య 3.71 సెంట్ల భూమిని కొన్నారని కానీ అది ప్రభుత్వ రికార్డులలో పోరంబోకు స్థలముగా నమోదయిందని దానికి సరిచేయాలని కోరగా వెంటనే చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ని కలెక్టర్ ఆదేశించారు. అక్కిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ప్రజలు తమ గ్రామానికి స్మశానం ఏర్పాటుకు భూమిని కేటాయించవలసిందిగా కోరగా, పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ని కలెక్టర్ ఆదేశించారు. గోగులంపాడు గ్రామానికి చెందిన ప్రజలు తమ గ్రామంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించవలసిందిగా కోరగా, వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ని కలెక్టర్ ఆదేశించారు.

గోవవరం గ్రామానికి చెందిన కర్ర వెంకటరమణ తనకు జగనన్న ఇల్లు మంజూరు చేయవలసిందిగా కోరగా వెంటనే చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మల్లవల్లి కోటేశ్వరరావు తన దరఖాస్తులో తన భూమి ఆక్రమణకు గురి అయిందని తనకు న్యాయం చేయవలసిందిగా కోరగా పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ని కలెక్టర్ ఆదేశించారు. ముసునూరుకు చెందిన సోల కృష్ణ తన దరఖాస్తులో తన ఇంటిపక్కనే కోళ్ల ఫారం ఏర్పాటు చేసారని, దీని కారణంగా దుర్వాసనతో పాటు అపరిశుధ్యం, అనారోగ్య పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. దీనిపై వెంటనే విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ ని కలెక్టర్ ఆదేశించారు. చింతలవల్లి గ్రామానికి చెందిన పల్లెపాము ఆంజనేయులు తన పొలమునకు వెళ్లే మార్గం గుంతలతో దారుణమైన పరిస్థితిలో ఉన్నదని, మరమ్మతులు చేయాలని కోరగా, తగు చర్యలు తీసుకోవాలని పంచాయత్ రాజ్ ఎస్ ఈ ని కలెక్టర్ ఆదేశించారు. ముసునూరు గ్రామస్థులు తమ గ్రామంలోని పీ హెచ్ సి కి మరమ్మతులు చేయాలనీ, గ్రామంలో పశువుల ఆసుపత్రి శిధిలావస్థలో ఉన్నాదని , కొత్త భవనం నిర్మించాలని, ఎస్.సి., కాలనీలో కమ్యూనిటీ భవనం నిర్మించాలని కోరగా, పీ.హెచ్.సి, భవనానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆర్ అండ్ బి ఎస్ ఈ కి ఆదేశాలు జారీ చేశారు. పశువుల ఆనువత్రి నిర్మాణానికి సంబంధించి నివేదిక సమర్పించాలని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ను కలెక్టర్ ఆదేశించారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి సంబంధించి నివేదిక సమర్పించాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రమణక్కపేట చెందిన బత్తిన రామకృష్ణ తనకు రైస్ కార్డు మంజూరు చేయాలనీ కోరగా, వెంటనే చర్యలు తీసుకోవాలని డి ఎస్ ఓ ను ఆదేశించారు. ముసునూరు కు చెందిన చిన్నం సుశీల తన భూమికి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేయాలనీ కోరగా వెంటనే చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను ఆదేశించారు. చెక్కపల్లికి చెందిన పల్లి నాగేంద్రమ్మ తనకు జగనన్న ఇళ్ళు పథకంలో ఇంటి స్థలం మంజూరు చేయాలనీ కోరగా, వెంటనే చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ని ఆదేశించారు. ముసునూరుకు చెందిన చెన్ను సుబ్బారావు తన గేదె కరెంటు తీగ విద్యుత్ఘాతం తో మృతి చెందినదని, తనకు నష్టపరిహారం చెల్లించాలని కోరగా, పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఏ పి సి పి డి సి ఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, జిల్లా పరిషత్ సీఈఓ కె.రవికుమార్, డిఆర్.డి. ఏ పీడీ విజయరాజు, జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్, వ్యవసాయ శాఖాధికారి వై. రామకృష్ణ, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ నెహ్రూ బాబు, ఆర్ టి ఓ శ్రీహరి, డ్వామా పీడీ రాము, ఎంపిపి కృష్ణ కుమారి, జెడ్పిటిసి ప్రతాప్, వివిధ శాఖల అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్ష



తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, సెప్టెంబర్ 22 (ప్రజాపాలన న్యూస్): జాతీయ తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆదేశాల మేరకు రైతులు చంద్రగిరి టవర్ క్లాక్ సమీపంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో పులివర్తి నాని మాట్లాడుతూ రైతుల పక్షపాతి చంద్రబాబు ఆయనను అరెస్టు చేయడం అమానుషమన్నారు, కక్షపూరితమైన రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.

## నిరసన హోరు..




పల్నాడు జిల్లా .నరసరావుపేట. సెప్టెంబర్ 22 (ప్రజా పాలన ప్రతినిధి.): తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పదో రోజైన శుక్రవారం కూడా నరసరావుపేట నియోజకవర్గంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి.ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా టీడీపీ మహిళలు,కార్యకర్తలు నినాదాలు చేశారు.నరసరావుపేట పార్టీ కార్యాలయంలో వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షుడు జీ.వి ఆంజనేయులు,నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ,టీడీపీ అధినేత చంద్రబాబు పై వైసీపీ ప్రభుత్వం కక్ష కట్టి అన్యాయంగా జైలుకు పంపిందని,వచ్చే ఎన్నికల్లో సైకో జగన్‌కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు దాసరి ఉదయ్ శ్రీ,రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి కనుమూరి లక్ష్మీ,అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు కోసురి రాధిక,విజయ్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ పరమశివన్ పుట్టినరోజు



తిరుపతి (ప్రజా పాలన ప్రతినిధి. ):అంబేద్కర్ భవనంలో డాక్టర్ పరమశివన్ పుట్టినరోజు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్టార్ అంబేద్కర్ కృష్ణ ఏపీఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, డాక్టర్ మురళి , ఏపీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రభు ఏపీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ తిరుపతి, దన శేఖర్ , ఏపీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఇంద్రముని ఏపీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ,ద్వారకా , ఏపీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ తిరుపతి, గాలి రవి , పులి పుష్పలత , మణి అల్లం , మురళి, కార్తిక్ ,కిరణ్,నాగేశ్వర్ రావు, నాగరాజు, శరణ్ బాబు తిరుపతి రూరల్ మండలం పార్స్ మెంబర్స్ మరియు మిత్రులు పాల్గొన్నారు.

## పాకాల మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్ గా బి సి నాయకుడు లింగయ్య నియామకం



తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, సెప్టెంబర్ 22 (ప్రజాపాలన న్యూస్): పాకాల మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్ గా గోర్పాడు పంచాయతీ కొత్త వడ్డీవల్లికి చెందిన బిసి నాయకుడు (బోయ సామాజిక వర్గం) లింగయ్యను చంద్రగిరి శాసనసభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నియమించారు. ఈరోజు ఉదయం నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ అవకాశం దక్కించుకున్న లింగయ్య గారు తుమ్మలగుంట లోని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారి నివాసం నందు వారిని కలిసి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు మరియు బీసీలు అంటే బ్యాక్వర్డ్ క్యాస్ట్ కాదని బ్యాక్ బోన్ క్యాస్ట్ అని గుర్తించి అవకాశం ఇచ్చినందుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ నెల 25వ తారీఖున ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరై మా పాలకమండలిని ఆశీర్వదించాలని ఆహ్వానించారు. తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను అప్పజెప్పిన ఎమ్మెల్యే గారికి తుడా చైర్మన్ గారికి జీవితాంతం రుణపడి ఉంటానని వారి నమ్మకాన్ని వమ్ము చేయకున్నా పని చేస్తానని తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి ట్రాఫిక్ ఎస్ ఐ చిరంజివిరావు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 22:భీమిలి నియోజకవర్గం లో ఈరోజు తగరపువలసలోని శారద పబ్లిక్ స్కూల్‌లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించి విద్యార్థులతో మాట్లాడి హెల్మెట్ లేకుండా, మైనర్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్, డిఎల్ లేకుండా, త్రిబుల్ రైడింగ్, డ్రంకెన్ డ్రైవ్ వంటి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.చిరంజీవి రావు, భీమిలి ట్రాఫిక్ ఎస్ఐ

# 70 ఏళ్ళ కళ నిజమైంది..

**ప్రజలకు తోడుగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**

**లింగంగుంట్ల అగ్రహారం భూముల పై ప్రజల పక్షాన నిలిచిన ప్రజానాయకుడు..**

**నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**

**అలుపెరగని పోరాట యోధుడు మా డా.గోపిరెడ్డి**

**ప్రజలకు తోడుగా "నేనున్నానంటూ " భరోసా ఇచ్చే నాయకుడే మా డా.గోపిరెడ్డి**

**ప్రజల సమస్యను తీర్చే నాయకుడే నిజమైన ప్రజానాయకుడు...**



పల్నాడు జిల్లా. నరసరావుపేట .సెప్టెంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి.): నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చొరవతో పీఠాధిపతి ఆశీస్సులతో లింగంగుంట్ల అగ్రహారం రైతుల భూములు పై తీపి కబురు అందింది. శుక్రవారం నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాన్ రెడ్డి లింగంగుంట గ్రామ పెద్దలు పీఠాధిపతిని కలిశారు. నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , పీఠాధిపతి ఆశీస్సులతో రిజిస్ట్రేషన్ ప్రక్రియకు కొరకు కొన్ని నిబంధనలు కూడిన అనుమతులతో పీఠాధిపతి మరియు లింగంగుంట్ల అగ్రహారం గ్రామ పెద్దల సహకారంతో శుక్రవారం హైదరాబాదులో ఎం.ఓ.ఏ పత్రలను పీఠాధిపతి చేతులు మీదగా నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాన్ రెడ్డి మరియు లింగంగుంట్ల అగ్రహారం గ్రామ పెద్దలకు అందజేశారు. ఎన్నో ఏళ్లుగా, ఎంతోమంది రాజకీయ నాయకులు, ఎన్నో ప్రభుత్వాలు మారిన లింగంగుంట్ల అగ్రహారం రైతుల భూములు సమస్య కొలిక్కి రాలేకపోయింది. నరసరావుపేట చరిత్రలో ఈ రోజు గుర్తుండిపోయే విధంగా నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చొరవతో అగ్రహారం రైతుల భూములకు మంచి రోజులు వచ్చాయి. ఎన్నో ఏళ్లుగా రైతుల భూములు విలువ పెరగటంతో లింగంగుంట్ల అగ్రహారం రైతులు తమ భూములు కొనలేక, అమ్ముకోలేక ఎంతోమంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు అలాంటి ఇబ్బందులను చూసిన నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రజా ప్రతినిధులతో మరియు పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఐఏఎస్ మరియు పలు ఉన్నత అధికారులతో చర్చించి పలుమార్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి కి పీఠాధిపతి పెద్దలతో మాట్లాడి ఎన్నో ఏళ్లగా ఉన్న సమస్యను మంచి మనసుతో పీఠాధిపతుల ఆశీస్సులతో పరిష్కరానికి తీసుకొచ్చారు. ఈ ఘనత నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కే దక్కుతుంది. ఈ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వెంట లింగంగుంట గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 1టౌన్ సిఐ శ్రీనివాసరావును సత్కరించిన జనసేన ఆర్‌కె



గుడివాడ : ఇటీవల వన్ టౌన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన కె. ఇంద్ర శ్రీనివాసరావును జనసేన నాయకులు డా॥ మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) పుష్పగుచ్చం అందజేశారు. శుక్రవారం స్థానిక 1టౌన్ పోలీసు స్టేషన్‌లో జనసేన నాయకుడు తన అనుచరులతో 1టౌన్ సిఐ శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ 1టౌన్ పరిధిలో ఉన్న పేదలకు సత్వరం న్యాయం అందించేల కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నూనే అయప్ప, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు మద్దతుగా పోస్టుకార్డుల ఉద్యమం: మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ : అక్రమ అరెస్టు అయ్యి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉన్న నారా చంద్రబాబు అండగా మేము ఉన్నమంటు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో పోస్టు కార్డుల ఉద్యమం నిర్వహించారు. శుక్రవారం స్థానిక తపాలశాఖ కార్యాలయంలోని పోస్టు బాక్స్‌లో బాబు తోనే మేమంతా అంటూ గుడివాడ నియోజకవర్గం టిడిపి నాయకలు పోస్ట్ కార్డుల ద్వారా మద్దతు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణా, రూరల్, నందివాడ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్యాసిరావు, సర్పంచ్ కాకరాల సురేష్, నాయకులు కంచర్ల సుధాకర్, రామదేని వేణు, నిమ్మగడ్డ కృష్ణారావు, సింగవర ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# 10వ రోజు తెలుగుయువత రిలే నిరాహార దీక్షలు

**కొడాలి నాని నీ మాయ జిమిక్కులకు టైం దగ్గర పడింది: మాజీ ఎమ్మెల్యే రావి**




గుడివాడ : మాజీ మంత్రి కొడాలి నాని నీ మయ జిమ్మిక్కులు నమ్మే రోజులు పొయి, ప్రజలు నిన్ను పూర్తిస్థాయిలో సాగనపడటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు అన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో 10వ రోజు రిలే నిరహారదీక్షలను తెలుగుయువత, టిఎన్ఎస్ఎఫ్ అధ్వర్యంలో నిర్వహించారు. దీక్షలు చేస్తున్న యువత నాయకులకు పట్టణా, రూరల్, నందివాడ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు వాసే మురళీ, దానేటి సన్యాసిరావులు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రావి మాట్లాడుతూ గుడివాడను క్యాసీనో, గంజాయి, పేకాట తదితర వాటితో యువతను పేడదారి పట్టేలా చేస్తున్న కొడాలి నాని నీ చేష్టలు నియోజవర్గ ప్రజలు గమనిస్తున్నరన్నారు. నీ జిమ్మిక్కు మాటాలు నమ్మి ఇప్పుటి వరకు ప్రజలు నిన్ను 4సార్లు గెలిపించారని, నీవు అక్రమంగా ఇసుకా, మట్టి, ఆక్రమ అస్తులు ఏమిధంగా వేలకోట్ల సంపందింది మోసం చేశావో ప్రజలకు అర్ధం చేసుకున్నరని ఇకా నిన్ను శాశ్వతం ఓడిస్తారన్నారు. జగన్‌మోహనరెడ్డి పెట్టిన ఆక్రమ కేసుల నుండి త్వరలోనే విడుదల అవుతరన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగు యువత అధ్యక్షులు దండమూడి చౌదరి, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు గోవాడ శివా, టిఎన్ఎస్ఎఫ్ నియోజవర్గ అధ్యక్షులు జబీన్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు సింగవరపు ప్రభాకర్, తెలుగు యువత టౌన్ అధ్యక్షులు రెడ్డి షణ్ముఖ, నియోజవర్గ ఉపాధ్యక్షులు దొండపాటి మహేష్, గుడ్లవల్లేరు మండల తెలుగుయువత అధ్యక్షులు అట్లూరి స్వరూప్, గుడివాడ రూరల్ మండలం తెలుగు యువత అధ్యక్షులు కర్రే వెంకటగిరి, నందివాడ మండల తెలుగు యువత అధ్యక్షులు పంది దుర్గారావు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పృథ్వితేజ్, గుడ్లవల్లేరు మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు లీలాకృష్ణ, నాయకులు వీరవరపు వంశీ, మద్దాలి ఇస్సాకు, అయినంపూడి సురేష్, బాబర్ సింగ్, మండవ హేమంత్, ఈడే మోహన్, గుడపాటి నాగబాబు, బొజ్జ సుధీర్, పంచకర్ల మహేష్, చెరుకు మహేష్‌దత్తచౌదరి, కాటూరి కిషోర్, కుమార్, కాజా రవితేజ, ఎల్లమెల్లి విజయ్‌కుమార్, కొక్కిలిగడ్డ పవన్, దొండపాటి మోజేష్, గుడివాడ అవినాష్, దొండపాటి సన్నీ, గుడివాడ రత్నాకుమార్, చదువుల వంశీ, చోరగుడి రమేష్, జీడి ఆనంద్, కల్వకుంట్ల రామయ్య, కందుల బబ్లూ, పచ్చిగొర్ల రాజేష్, ఆలమూరు సాయిరాం, బోశెట్టి వినయ్, మన్నేపల్లి చిన్ను, నూతక్కి జైకుమార్, వంగపండు శ్రీకాంత్, వంగపండు పెద్దశ్రీకాంత్, కొల్లిపర పవన్, మాజేటి పవన్, దేమన రోహిత్, కప్ప పవన్, మొగల్ అల్లాబక్షు, షేక్ రఫీ, దేవివరప్రసాద్, పులవర్తి నవీన్, పోనుగుమటి కిరణ్, బుడమురి మాధవ, పైడి నాగరాజు, గంటా శ్రీను, కొన వెంకట్రావు, లక్ష్మణరావు, సూరపనేని సురేష్, దారం గణేష్, నగరి పెద్దిరాజు, సువరి నరసింహా, సునీల్, లింగాల సత్యనారాయణ, రాంబాబు, జోజి, నాని, గుమ్మడి రాజేష్, ఇస్సా మనికంట, కైలా రంజిత్, కొప్పుల సన్నీ, ఆత్మకూరి నరసింహ, అట్లూరి సుధాకర్‌రావు, బెజ్జం శివ, నాగరాజు, కానోళ్ళ అజయ్, అన్నవరపు నాగరాజు, సిరివరపు నరేష్‌కుమార్, కాశగాని శ్రీను, అనగాని సోనికుమార్, మాధవ రాంబాబు, రెడ్డి నవీన్, పోతరలంక నాగేంద్ర, వడ్లని నాగరాజు, నాగేంద్ర బాబు, నగిరిగంటి వినయ్, పసుమర్తి పూర్ణ, నల్లజర్ల కృష్ణ, అజిత్, తోకల క్రాంతి, తోకల రామారావు, యాదల నవీన్, దండమూడి బబ్లుచౌదరి, కిట్టు, నిఖిల్, గాంధీ, మణికంఠ, పవన్, ప్రేమ్, మనీ, కొండ, అఖిల్, వెంకీ, వినోద్, సాయి, సురేంద్ర, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## 5వ రోజు శ్రీ హిరణ్య గణపతిగా స్వామి వారి దర్శనం



గుడివాడ : స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వరస్వామి వారి దేవస్థానంలో శుక్రవారం గణపతి నవరాత్రి మహోత్సవాల భాగంగా 5వ రోజు శ్రీ హిరణ్య గణపతి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల కమిటీ చైర్మన్ గంటా చంద్రశేఖర్, దేవస్థాన ఇఓ ప్రసాద్, సహాయకులు శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు బంటుమిల్లి సూర్యనారాయణరావు, బొర్రా రవికుమార్, సిద్దాబత్తుల నీలవేణి, భారతి, రాధిక, తాత రజనీకుమారి, వేదపండితులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలిసిన టిడిపి ఎమ్మెల్యేలు ఏలూరి,గొట్టిపాటి, డోలా

పర్చూరు, సెప్టెంబర్ 22, ప్రజాపాలన : పర్చూరు నియోజక వర్గంలో, ఓటరు సవరణ ప్రక్రియలో, ఎన్నికల మార్గదర్శకాలను తుంగలో తొక్కి, ఇష్టానుసారంగా వ్యవహరించిన అధికారులపై విచారణ జరిపి, తగు చర్యలు తీసుకోవాలని,తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధానఅధికారి ముఖేష్ కుమార్ మీనా ను, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, గొట్టి పాటి రవికుమార్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిలు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొందరు అధికారులు అధికారపార్టీ నేతలకు, అనుగుణంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఎన్నికల మార్గదర్శకాల నిబంధనలకు, విరుద్ధంగా వ్యవహరించిన అధికారులపై ఫిర్యాదు చేసినా, ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. కొందరి ఒత్తిడి కారణంగానే, అక్రమాలకు పాల్పడి న అధికారులపై చర్యలు తీసుకోకుండా, వారినే కొనసాగిస్తున్నారన్నారు. అధికారపార్టీ నేతలు పథకం ప్రకారం,తెలుగుదేశం పార్టీ సానుభూతి పరుల ఓట్లు తొలగించేందుకు, కుట్రలకు పాల్పడుతున్నారని, నియోజకవర్గ వ్యాప్తంగా, కొందరు అక్రమార్కులు కావాలనే, బల్క్ లో ఫారం 7 దరఖాస్తులు చేశారని, గతంలో ఎన్నికల కమిషన్‌కు వివరించామని పేర్కొన్నారు. ఎవరి ఓట్లు వాళ్లే తొలగించమని, వందల సంఖ్యలో దరఖాస్తు లు చేసినట్లు, కొందరు అక్రమార్కులు దరఖాస్తు చేశారని, వాటిపై విచారణ చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరినా ఎలాంటి స్పందన లేదన్నారు. ఓట్ల తొలగింపు దరఖాస్తుల విచారణలో, ఎన్నికల అధికారులు, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను, పాటించడం లేద న్నారు. క్షేత్రస్థాయి విచారణలో, ఇష్టానుసారంగా వ్యవహరించిన జిల్లా ఎన్నికల అధికారి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, అతని సహాయకుల పై, తక్షణమే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పర్చూరు నియోజకవర్గం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, ఎన్నికల మార్గ దర్శకాలను పాటించకుండా, చట్టాలను ఉల్లంఘిస్తూ, ఓటర్లకు నోటీసులు జారీ చేస్తున్నా రని ఆరోపించారు. కావాలనే కొందరు వ్యక్తుల పేర్లతో ఫోర్జరీ చేసి, తప్పుడు సమాచారంతో వందల సంఖ్యలో ఫారం 7 తొలగింపుకు, దరఖాస్తు చేసిన వ్యక్తులను విచారించకుండా, వారిపై ఎలాంటి చర్యలు తీసు కోలేదన్నారు. వారిపై ఎలాంటి కేసులు నమోదు చేయలేదన్నారు.



1960 వ ఓటర్ల నమోదు నిబంధనలలోని 17వ నిబంధన ప్రకారం, బల్క్ దరఖాస్తులను తిరస్కరించాలని, ఎన్నికల అధికారులను, పలుమార్లు కలిసి విన్నవించామన్నారు. కుట్ర పూరితంగా బల్క్ లో ఫారమ్ 7 దరఖాస్తు, దాఖలు చేసిన వ్యక్తులను గుర్తించి, విచారించాలని కోరామన్నారు. మోసపూరితంగా జరిగిన ఈ వ్యవహారంలో, అధికా రులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఓట్ల తొలగింపు వ్యవహారంపై తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబా బు నాయుడు కూడా నా ప్రాతినిధ్యాన్ని ప్రస్తావిస్తూ, భారత ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ ను కలిశారన్నారు. బల్క్ లో దరఖా స్తులు చేసిన సంబంధిత వ్యక్తులపై, అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అర్హులైన ఓటర్లకు ఓటు హక్కును తొలగించేలా, బల్క్ ఫారం-7 దరఖాస్తులను దాఖలు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఈఆర్ఓ కు వినతి పత్రం అందించేందుకు, ఓటర్లు ప్రయత్నిస్తే ఆయన తిరస్కరించారన్నారు. కొందరు వ్యక్తులు ఫారం 7దర ఖాస్తులకు, తమకు సంబంధం లేదని, ఏఈఆర్ఓలకు లిఖిత పూర్వకంగా దరఖాస్తులు చేశారని తెలిపారు. తమ ప్రమేయం లేకుండా, కొందరు వ్యక్తులు నిబంధనలకు విరుద్ధంగా ఏకపక్షంగా, ఫారం7 దరఖాస్తులు చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారికి రిప్రజెంటేషన్‌లను కూడా, దరఖాస్తుదారులు తెలియజేసినట్లు విశ్వసనీయంగా తెలిసిందన్నారు. అయినా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, ఓటర్లకు పెద్దఎత్తున నోటీసులు జారీ చేసి, విచారణ పేరుతో ప్రజలను ఇబ్బందుల కు గురి చేస్తున్నారని ఆరోపించారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 23, సెప్టెంబరు 2023

# పోలీస్‌చర్య కథనాలు : ప్రాయోజిత జాతీయవాదం

దాశరథి కృష్ణమాచార్య, నెల్లూరి కేశవస్వామి, జిలానీ బానో మొదలైన వామపక్షవాద, జాతీయవాద సాహితీవేత్తల రచనల గురించి చర్చించినప్పటికీ హైదరాబాద్ రాష్ట్ర, తెలంగాణ సాహిత్య చరిత్రలో కనీస ప్రస్తావనకు కూడా నోచుకోని వివిధ సాహిత్య వాచకాలపై నా అధ్యయనంలో ప్రత్యేక దృష్టి పెట్టాను. ఈ అప్రధాన సాహిత్య రచనలను నిశితంగా చదివి, పోలీసు చర్య ఈ రచయితల సాహిత్య వ్యక్తిత్వాన్ని ఏ విధంగా తీర్చిదిద్దిందో చర్చించాను. తద్వారా ఈ పుస్తకం, హైదరాబాద్, తెలంగాణ ప్రామాణిక చరిత్రను నిర్ణయాత్మకంగా ధిక్కరించింది. ఆ కల్లోల కాలంలో సామాన్య ముస్లింల జీవన ప్రస్థానాలు ఎలా ముందుకు సాగాయో అర్థం చేసుకోవడానికి ఆ అప్రధాన సాహిత్య కృతుల అధ్యయనం నాకు విశేషంగా తోడ్పడింది. సామాన్య ముస్లింలు, హిందువులు మొదలు రచయితల, మతాచార్యుల, రాజకీయ కార్యకర్తల మౌఖిక కథనాలను నా అధ్యయనానికి కేంద్రంగా చేసుకున్నాను. పోలీసుచర్య నాటి నుంచి మౌఖిక ఆధారాలు, లిఖిత కథనాలు ఎలా పరస్పర సంభాషణలో ఉన్నాయో చూపాను. హైదరాబాద్ సంస్థాన చరిత్రలో ముస్లిం అస్తిత్వానికి, అనుబంధానికి ఒక నిర్దిష్ట అర్థాన్ని మౌఖిక చరిత్రలు, లిఖిత రచనలు ఎలా సంతరింపచేశాయో నేను తర్కించాను. దేశ విభజన పూర్వాపరాలను శోధించేందుకు పలు?వురు చరిత్రకారులు సాహిత్య ఆధారాలను ఉపయోగించుకున్న తీరుతెన్నులను విపులంగా అవగాహన చేసుకునేందుకు అది నాకు తోడ్పడింది. దేశ విభజన పర్యవసాన హింసాకాండ, పోలీసుచర్య ప్రత్యక్ష సాక్షుల మౌఖిక కథనాలను ఈ పుస్తకంలో పొందుపరిచాను. హింసాకాండను ప్రేరేపించి, హిందువులు, ముస్లింలను వేరు పరచడంలో పోలీసు చర్య మరో దేశ విభజనలాంటిదేనన్న భీకర సత్యాన్ని మౌఖిక వాంగ్మూలాలు ఇచ్చిన పలువురు విస్పష్టంగా చెప్పిన వైనం మీకు ఆ కథనాలలో స్పష్టంగా కనిపిస్తుంది. 1948–50 సంవత్సరాల మధ్య తెలుగుసాహిత్య రచనల సమీక్షాత్మక అధ్యయనం నాకు ఒక సత్యాన్ని ఎరుకపరచింది. విస్తృత స్థాయిలో జరిగిన రాజకీయ, సాహిత్య, చరిత్ర సంబంధిత చర్చలు అన్నిటినీ పరిగణనలోకి తీసుకున్న చరిత్ర రచనలపై సైద్ధాంతిక విమర్శకు ఆ సాహిత్య గ్రంథాలు కీలకమైనవని నేను గ్రహించాను. అదే కాలానికి చెందిన మౌఖిక చరిత్రలు, వ్యక్తిగత వ్యాసాలు, జ్ఞాపకాలు, ఆత్మకథల అధ్యయనం కూడా చాలా ముఖ్యమే. ఇందుకు నేను అనేక వాచకాలను సేకరించాను. మౌఖిక చరిత్రలను లిఖిత పూర్వకంగా పొందుపరిచాను. హైదరాబాద్, తెలంగాణ చరిత్రతో ముడివడి వున్న ముస్లిం అస్తిత్వ ప్రశ్నను వివేచించేందుకు వాటిలో కొన్నిటిని ఎంపిక చేసుకున్నాను. దక్షిణాసియాలో వలసపాలన అనంతరం ముస్లిం మనుగడ తీరుతెన్నులు వివిధ జాతీయవాదాలతో ఒక నిష్పాక్షిక, స్వేచ్ఛాయుత సంభాషణ జరపవలసిన అవసరమున్నదని నా అధ్యయనం ప్రతిపాదిస్తుంది. మరింత ముఖ్యమైన విషయం మరొకటి ఉన్నది. 1948 ఘటనలకు సంబంధించిన సాహిత్య రచనలు, మౌఖిక చరిత్రలు, ప్రపంచ రాజకీయ ఉద్యమాలు, కొత్త ముస్లిం అవతరణల సమ్మేళనాన్ని పరిశీలించడానికి తోడ్పడ్డాయి.కొత్త ముస్లిం ఎవరు? అతడు చరిత్ర బాధితుడు కాడు, విషాద చరిత్రను ఎదుర్కొని నిలిచిన వ్యక్తి. పోరాటాలు, సైనికీకరణ అయిన నిత్య జీవిత వ్యవహారాలను సమర్థంగా ఎదుర్కొన్న రాజకీయ కార్యకర్తల గురించి చెప్పడానికి ఈ అధ్యయనాన్ని నేను ఉద్దేశించలేదు. వాస్తవ ప్రపంచంలో నిజమైన హీరో అయిన సామాన్య ముస్లింను మాత్రమే నేను దృష్టిలో పెట్టుకున్నాను. 1940వ దశకం తుదినాళ్ల నుంచి అతడి ఉనికి, పౌరసత్వం ప్రమాదంలో పడ్డాయి. అటువంటి భయానక పరిస్థితులలో సామాన్య ముస్లింల నిత్య జీవితం ఎలా గడిచి ఉంటుంది? అదెలా ఉంటుందో చిత్రించిన సాహిత్యరచనలు, మౌఖిక చరిత్రలకు వర్తమాన ప్రాసంగికత ఉన్నది. అవును, ముస్లింల పట్ల విద్వేషం, ముస్లిం వ్యతిరేక చర్చలు, కథనాలు పెరిగిపోతోన్న ప్రస్తుత సందర్భంలో వాటి ఉపయుక్తత విశేషంగా ఉన్నది. మరీ ముఖ్యంగా ముస్లిమేతర రచయితలు, కార్యకర్తలు 'ముస్లిం తనం' భావనపై పెడుతున్న శ్రద్ధాసక్తులలో ఆనాటి సగటు ముస్లింల కథలు, చరిత్రలు మరింత ప్రాధాన్యం వహిస్తున్నాయి. ఈ 'ముస్లిమేతర' రచయితల రచనల ఆధారంగా, చరిత్ర రచనలో ప్రభావశీలంగా ఉన్న ఒక వాదనకు ప్రతి వాదన చేయదలిచాను. దక్షిణాసియాలో ముస్లిం అస్తిత్వాన్ని చాల వరకు హిందూ ధర్మం లేదా హిందూ%--%కేంద్రిత ఆచరణలుబీ లేదా ముస్లిం కేంద్రిత ఆచరణలు లేదా ఇస్లామిక్ ఆచారాలు నిర్ణయాత్మకంగా నిర్వచిస్తున్నాయన్నదే ఆ వాదన. దక్షిణ భారతీయ ముస్లింలలో స్థానిక లక్షణాలతో పరిఢవిల్లుతున్న వైవిధ్యాన్ని గుర్తించడంలో వివిధ విద్వత్ దృక్పథాలు విఫలమయ్యాయి. జె.పి.బి మోర్ తన 'ముస్లిం ఐడెంటిటీ, ప్రింట్ కల్చర్ అండ్ ది ద్రవిడియన్ ఫ్యాక్టర్ ఇన్ తమిళనాడు' (2004)లో ఇస్లామిక్ విలువలలో ఇస్లామేతర హిందూ విలువలు అంతర్లీనంగా ఉన్నాయన్న' ఫ్రెంచ్ సామాజిక శాస్త్రవేత్త లూయీ డుమాంట్ సూచనను తిరస్కరించారు. ఇస్లామిక్ అధ్యయనాల విద్వాంసుడు ఖుర్రమ్ హుస్సేన్ ఇటీవల తన కొత్త పుస్తకంలో ముస్లింలకు సంబంధించిన చరిత్రాత్మక సంఘటనలను పునర్దర్శించవలసిన అవసరమున్నదని నొక్కి చెప్పారు. ముస్లిం అస్తిత్వ ప్రశ్నను పునఃతర్కించి, పునర్మూల్యాంకనం చేయడం ద్వారా తమ ఉనికి గురించిన ముస్లిం అవగాహనను పునః రాజకీయాకరణ చేయాలని ఆయన సూచించారు. ఈ నా అధ్యయనంలో చరిత్ర రచన పద్ధతుల మధ్య ఉన్న నాలుగు పరస్పర సంబంధాలను ప్రస్తావించాను. అవి: (1) జాతీయ వాద/ పాఠ్యగ్రంథ తరహా చరిత్ర రచనను జాతి–రాజ్యం నిర్ణయిస్తుంది. స్థానికుల అభిప్రాయాలను విస్మరించి 1948 పోలీసు చర్యను భారత్‌లో హైదరాబాద్ సంస్థానం 'విలీనం'గా భారత్ భావిస్తున్న తీరుతెన్నులే అందుకొక నిదర్శనం. ఆ సంఘటనతో సంబంధమున్నవారు చెల్లించిన మూల్యాన్ని భారత రాజ్య వ్యవస్థ పట్టించుకోలేదు. విశాల జాతీయ ప్రయోజనాల పేరుతో కేంద్ర ప్రభుత్వ అధికారాన్ని ధిక్కరించిన ఒక సంస్థానాన్ని బలవంతంగా 'విలీనం' చేసుకోవడమే పోలీసుచర్య పూర్వాపరాల చరిత్ర. అధికరణ 370ని రద్దుచేసి జమ్మూ–కశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించడంలో కూడా ఆనాటి తర్కమే ఉన్నదనడంలో సందేహం లేదు. నాడు హైదరాబాదీల, నేడు కశ్మీరీ మనోభావాలను భారత ప్రభుత్వం పట్టించుకోలేదు. (2) విస్తృతంగా ప్రచారంలో ఉన్న విషయాలు ప్రజల అవగాహనను తీర్చిదిద్దుతాయి పోలీసు చర్యను సామాన్య ప్రజల అవగాహన, జానపద గాథలలో అది ప్రతిబింబించింది. అడ్లూరి అయోధ్య రామ కవి 'బుర్రకథ' ఆ అవగాహననే అభివర్ణించింది. ఇటువంటి కథనాలు రాజ్య వ్యవస్థ ప్రచారం చేస్తున్న కథనాలకే మరింత బలాన్ని, ప్రాధాన్యాన్ని సమకూరుస్తాయి. (3) 1948కి పూర్వం, ఆ తరువాత హైదరాబాద్‌లో ఏమి జరిగిందో సమతుల్యతలో అర్థం చేసుకోవడానికి ఒక చరిత్రాత్మక ఘటనను కేంద్రంగా తీసుకుని సమస్త చారిత్రక కథనాలను విశ్లేషించడం జరిగింది.


# కులాలుగా విడిపోయినా తరగతిగా ఐక్యపడేనా ?

ఆధిపత్య శక్తులు తమ దామాషాకు, మూడు నాలుగు రెట్ల అవకాశాలను నొక్కేస్తున్న నేపథ్యంలో, గత ఏడు దశాబ్దాల రాజ్యాంగ పాలన లో, ఎవరి హక్కుల కోసం వారు, ఎవరి ఆధిపత్యం కోసం వారు పరిమితం అయిపోతుండగా, యితరులకు కరివేపాకు లాగే మిగిలి పోతున్న బీసీ వర్గం, తమ హక్కులు తాము దక్కించుకోవాలంటే ప్రముఖంగా చేయవలసింది ఏమిటి అనే దానికి సరైన సమాధానం కావాలి. బీసీ కులాల అస్తిత్వ నిర్మాణం చిక్కబడాలి. బీసీ కులాల మధ్య అంతర్గత ఐక్యత పెరగాలి. ఈ రెండూ జరగడానికి వీలుగా, దామాషా హక్కుల కోసం సమిష్టి కృషి కొనసాగిస్తునే, దొరుకుతున్న అవకాశాలు బీసీ కులాల మధ్య సమానంగా పంపిణీ జరగాలి. సరైన నాయకత్వ నిర్మాణం బీసీలకు కావాలి. జాతీయ స్థాయిలో, బీసీలకు సరైన గుర్తింపు దొరకాలి. అది జాతీయ స్థాయిలో, బీసీ సంఘాన్ని వ్యవస్థీకృతం చేయకుండా వీలుకాదు. ఎంత కృషి చేయకలిగినా ఒకరిద్దరి, లేక కొందరి పరిమిత కృషి మాత్రమే సరిపోదు. వ్యవస్థీకృత నిర్మాణం ద్వారా, బీసీల కీలక సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు జరగాలి. అంతిమంగా, బీసీ నాయకత్వంలో బలమైన రాజకీయ వేదిక నిర్మాణం జరగాలి. తద్వారా జాతీయ స్థాయిలో బీసీలకు రాజ్యాధికారం చేపట్టాలి. దాంట్లో ఎవరి దామాషా హక్కులు వారికి చెందాలి. ఇదే సమ సమాజ నిర్మాణానికి దోహదం చేస్తుంది. బీసీలు వారికి చెందవలసిన అవకాశాలు వారికి దొరకడానికి ఇలాంటి కృషి చాలా అవసరం.

రాజ్యాంగ నిర్మాణం, బీసీ హక్కులు వారికి దక్కేలా జరగలేదు. రాజ్యాంగ నిర్మాణం లో బీసీల పాత్రే లేదు. బీసీలు ఎవరు, వారు ఎంతమంది, వారి స్థితి గతులు ఏమిటి, వారిని ఎటువంటి రాజ్యాంగ ప్రమాణాల ప్రకారం గుర్తించాలో స్పష్టంగా నిర్వచించ కుండానే రాజ్యాంగ నిర్మాణం జరిగి పోయింది. బీసీలు వారి కర్మకు వాళ్ళను వదిలేసారు. కేవలం ఎస్సీ ఎస్టీల హక్కులకే రక్షణ కల్పించారు. బీసీ అవకాశాలను కూడా ఆధిపత్య శక్తులు దోచుకోవడానికి వీలుగా రాజ్యాంగ నిర్మాణం జరిగి పోయింది. నేడు ఏయే కీలక రంగాల్లో, ఎవరి ప్రాతినిధ్యం ఎంత ఉంది అనే కోణాన్ని సంబంధించిన గణాంకాలను పరిశీలిస్తే, ఈ గణాంకాలే, పై ఆరోపణలు నిర్ద్వంద్వంగా రుజువు చేశాయి. బీసీలు కులాలు ఉపకులాలు గా విడిపోయిన బీసీలుగా ఐక్య పడాలి. కేవలం ఎనిమిది శాతం ఉన్న అగ్రవర్ణ పేదలకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించిన బీజేపీ ప్రభుత్వం యాభైయేడు శాతం ఉన్న బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కు పరిమితం చేశారు. బీసీ కులగణన పై మీన వేషాలు లెక్కిస్తున్నారు. భారతదేశంలోని ఇతర వెనుకబడిన తరగతులు (ఓబిసి లు) అనేది దేశంలో చారిత్రాత్మకంగా అట్టడుగున ఉన్న సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన వర్గాల సమూహం. భారత ప్రభుత్వం ఓబిసి లను ప్రత్యేక వర్గంగా గుర్తిస్తుంది, వారి సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనాన్ని అధిగమించడానికి వారికి విద్య మరియు ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ వంటి ప్రత్యేక నిబంధనలను అందిస్తుంది. గత కొన్ని సంవత్సరాలుగా, ఓబిసి లు విద్య, రాజకీయాలు, వ్యాపారంతో సహా వివిధ రంగాలలో అణగత్రొక్కబడినారు. విద్య వైద్యం ఉపాధి రంగాలలో ప్రభుత్వాల చేయూత లేకపోవడంతో అప్పులపాలై జీవితాలు దుర్భరంగా తయారయ్యాయి. ఓబిసిలు అనేక సవాళ్లను ఎదుర్కొంటూనే ఉన్నారు. వారిలో డెబ్భై శాతం ఇప్పటికీ పేదరికంలో జీవిస్తున్నారు, స్వచ్ఛమైన నీరు పారిశుధ్యం వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో లేవు, వివక్ష మరియు హింసకు గురవుతున్నారు. కొన్ని ఓబిసి కమ్యూనిటీలు మెరుగైన ఓబిసి సమూహాలు అలాగే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వంటి ఇతర వర్గాల నుంచి గట్టి పోటీని ఎదుర్కొంటున్నందున, నిశ్చయాత్మక చర్య విధానాల ప్రయోజనాలు కూడా సంవత్సరాలుగా పలుచన పడ్డాయి. ఓబిసి ల ఆందోళనలను పరిష్కరించడంలో రిజర్వేషన్ విధానం యొక్క సమర్థతపై కూడా చర్చలు జరుగుతున్నాయి. మరికొందరు ఓబిసి కమ్యూనిటీలను చేర్చడానికి రిజర్వేషన్ విధానాన్ని విస్తరించాలని వాదిస్తారు, అయితే మరికొందరు రిజర్వేషన్లు కులం లేదా కమ్యూనిటీ కంటే ఆర్థిక ప్రమాణాల ఆధారంగా ఉండాలని వాదిస్తున్నారు. దేశంలో ఓబిసి ల విధి సంక్లిష్టమైన బహుముఖ సమస్య. వారు వివిధ రంగాలలో గణనీయమైన పురోగతిని సాధించినప్పటికీ, అనేక సవాళ్లు మిగిలి ఉన్నాయి. ఈ సవాళ్లను పరిష్కరించడానికి కేవలం నిశ్చయాత్మక కార్యాచరణ విధానాలు మాత్రమే కాకుండా, ఓబిసిలను చారిత్రాత్మకంగా అట్టడుగున ఉంచిన నిర్మాణాత్మక అసమానతలు మరియు వివక్షలను పరిష్కరించే చర్యలను కూడా కలిగి ఉన్న సమగ్ర విధానం అవసరం. ఎంతో ఆర్భాటంగా బీసీల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన 56 కార్పొరేషన్ల పాలక మండళ్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించి మూడు సంవత్సరాలవుతుంది. మొత్తం 139 బీసీ కులాలకు గానూ ప్రస్తుతం 56 కార్పొరేషన్లు సృష్టించి 728 చైర్మన్, డైరెక్టర్ల పదవులను ఎవరి కులపరిధిలో వారికి ఇవ్వడం జరిగింది . మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించగా, ఛైర్మన్, డైరెక్టర్ పదవుల్లో అన్ని జిల్లాలకు ప్రాతినిధ్యం కల్పించామని చెబుతున్న వాస్తవానికి చాల జిల్లాలకు ప్రాతినిధ్యం లేదు. బడుగుల కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్ల ఎంపిక రెడ్డి కులస్తులు ప్రధాన భూమిక పోషించారు. కులాల పుట్టుక, జీవన శైలి, సామాజిక స్థితిగతుల గురించి ఏమాత్రం తెలియని వారు కార్పొరేషన్ల క్రియాశీలక సభ్యులను ఏర్పాటు చేస్తే ఇలా అఘోరిస్తాయి. రాష్ట్రంలో ఉన్న కీలకమైన పదవులను, రాష్ట్ర సంపద లభించే పదవులను ఇచ్చుకోవడంతోపాటు విశ్వవిద్యాలయాల ఉపకులపతులు, హైకోర్టు జిల్లా కోర్టుల జీపీలను, స్కిల్ డెవలప్మెంట్, ఇండస్ట్రియల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ , సమాచార కమిషనర్ల, సలహాదారులు అంతా రెడ్లే. ఆర్థికంగా పటిష్ఠంగా ఉన్న శాఖలు, ఆదాయ వనరులున్న శాఖల నామినేటెడ్ పదవులు ఒకే సామాజిక వర్గానికి 720 పైగా ఇచ్చి వారిని సమాజానికి తక్కువ చేసి చూపించే ప్రయత్నంలో భాగమే. విద్య, ఆరోగ్యం, ప్రాజెక్టులు, స్కిల్ డెవెలప్మెంట్, మీడియా, టెంపుల్ కమిటీలు, మార్కెట్ కమిటీలు, విశ్వవిద్యాలయాల పాలకమండలి సభ్యులు, రాయలసీమ, కోస్తా , ఉత్తరాంధ్ర ఇంచార్జులు, స్థానికంగా ఉన్న రేషన్ షాపులు, ఆహార పంపిణీ , వంట ఏజెన్సీ, డిష్, కేబుల్ నెట్, రవాణా ఏజెన్సీ , కస్టమర్ హైరింగ్ సెంటర్లు, డిసిసిబి, డిసిఎంఎస్ చైర్మన్లు అది ఇది అని కాదు లాభం వచ్చే అన్ని రంగాల్లో ఈ కులస్తులు తిష్ట వేశారు. బీసీ కులాల అభివృద్ధికి పాటు పడుతున్నామని ప్రకటనలు గుప్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, ఆచరణలో ఈ కులాల అభివృద్ధికి కనీస చర్యలు తీసుకోవడం లేదు. బీసీ కార్పొరేషన్ల ద్వారా పది పైసలు ఉపయోగంలేదు. అత్యంత వెనుకబడిన కులాలు, సంచార జాతులను ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, సామాజిక రంగాల్లో అభివృద్ధి చేయవలసిన రాజ్యాంగ బాధ్యతను ఈ ప్రభుత్వం విస్మరిస్తోంది. సమాజం ఎప్పటికప్పుడు మారుతుంది. ప్రజల్లో కూడా దానికి అనుగుణంగా మార్పులు వస్తున్నాయి. సైన్స్ అండ్ టెక్నాలజీ రోజురోజుకూ అభివృద్ధి చెందుతోంది. అన్ని రంగాల్లో మెకనైజేషన్ పెరుగుతోంది. ఆర్థిక, సామాజిక, పారిశ్రామిక, వ్యవసాయ, సాంస్కృతిక రంగాల్లో వేగంగా మార్పులు జరుగుతున్నాయి. ఆధునిక టెక్నాలజీ అన్ని రంగాలకూ విస్తరిస్తోంది. ఈ పరిణామ క్రమంలో కులవృత్తులు–చేతివృత్తులు తమ ఆస్థిత్వాన్ని కోల్పోతున్నాయి. ఇంతవరకు ఈ వృత్తులపైనే ఆధారపడిన కులాలు, వర్గాలకు యాంత్రీకరణ–కార్పొరేటీకరణ దక్కాలి. కానీ ప్రస్తుతం వ్యవస్థలో అలా జరగడం లేదు. స్టీల్–, ఐరన్ పరిశ్రమలతో కమ్మరి, కుమ్మరి, వడ్రంగి కులాలు తమ వృత్తులను కోల్పోయాయి. ప్లాస్టిక్ పరిశ్రమ కారణంగా మేదరి, కుమ్మరి వృత్తులు మరుగున పడ్డాయి. జేసీబీలు, హిటాచీ మెషిన్లతో వడ్డెర్ల బతుకులు ఆగమై కూలీలుగా మారారు. ట్రాక్టర్లు–వీసా మిల్లులు రావడంతో వడ్రంగి, కమ్మరి పని దెబ్బతింది. డ్రై క్లీనింగ్ షాపులు వల్ల చాకలి, నేత మిల్లులు రావడంతో నేత వృత్తి, బ్యూటీపార్లర్లు, హేర్ కటింగ్ సెలూన్ల రాకతో మంగలి, రెడీమేడ్ దుస్తులతో దర్జీలు, జ్యూయెలరీ షాపులతో విశ్వ బ్రాహ్మణుల వృత్తులు దెబ్బతిన్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రతి దరఖాస్తుదారునికి సబ్సిడీ రుణాలు ఇస్తామని ప్రకటించారు. మరోవైపు నాలుగేళ్లుగా కొత్త రుణాల కోసం నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు. దీంతో దరఖాస్తు చేసుకోవడానికి లక్షల మంది ఎదురు చూస్తున్నారు. బీసీ కార్పొరేషన్లు ఉత్సవ విగ్రహాలుగా మారాయి. కులాల సమస్యలపై అవగాహన ఉన్న వారు తమకు కావలిసిన పథకాలను డిజైన్ చేయగలరు, కానీ కార్పొరేషన్ల చైర్మన్, డైరెక్టర్ల నియామకం అస్తవ్యస్తంగా తమ చెప్పుచేతల్లో ఉన్న వారికి ఇచ్చారు. సబ్సిడీ రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినా స్పందించడం లేదు. కులాల కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆయా కులాలు ఎదుర్కొంటున్న సమస్యలను కింది స్థాయిలో అర్థం చేసుకుని పరిష్కరించే అవకాశం కలుగుతుంది. మిగతా కులాలకు ఎంబీసీ కార్పొరేషన్ ద్వారా, సంచార జాతుల కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటే ఈ కులాల్లో సమగ్ర అభివృద్ధికి పునాదులు పడతాయి. యాంత్రీకరణతో కార్పొరేట్ ప్రాబల్యం పెరిగిపోతోంది. మరోవైపు కరోనా మహమ్మారి దెబ్బతో కుల వృత్తులు%--%చేతి వృత్తులు దెబ్బతిన్నాయి. కరోనా కల్లోలంతో దెబ్బతిన్న కుల వృత్తుల కుటుంబాలకు కుల వృత్తులు–చేతి వృత్తుల వారికి చేయూత అందిస్తామనే ప్రకటన కూడా రాష్ట్ర ప్రభుత్వ పెద్దల నుంచి రావడం లేదు. కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వం సబ్సిడీ రుణాలు ఇవ్వకపోగా. బీసీలకు రూ.లక్ష–రూ.2 లక్షల రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు కూడా ముందుకు రావడం లేదు. కానీ, బడా కంపెనీలకు, పారిశ్రామిక వేత్తలకు వేల కోట్ల రుణాలు ఇస్తున్నారు. వారు వాటిని కట్టకపోతే మాఫీ చేస్తున్నారు. పేదలకు రుణాలు ఇవ్వడానికి మాత్రం ముందుకు రావడం లేదు. ఇప్పటికైనా బ్యాంకులు తమ వైఖరి మార్చుకుని బీసీలకు సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలి. అందుకు బ్యాంకర్ల సమావేశం ఏర్పాటు చేసి ప్రతి దరఖాస్తుదారుకు బ్యాంకు రుణాలు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఆకలి, అజ్ఞానం, అమాయకత్వం, అనారోగ్యం, పేదరికం లేనటువంటి సమాజ నిర్మాణం జరగాలంటే జాతి, వనరులు, సంపద, అధికారం అన్ని వర్గాలకూ సమానంగా దక్కాలి. శ్రమ సంస్కృతి పెరగాలి. మానవ వనరులు పూర్తి స్థాయిలో వాడుకోవాలి. శ్రమకు తగ్గ ప్రతిఫలం దక్కాలి. తెలంగాణాలో బిఆర్ఎస్ పార్టీకి బీసీ అభ్యర్థులు కరువయ్యారు. రాబోయే ఎన్నికల్లో బీసీల అభ్యున్నతికి ప్రతిబంధకంగా మారిన పార్టీలను ఎండగట్టాలి.

**డా. యం.సురేష్ బాబు**

## వొక రేఖామాత్ర దృశ్యం



సూర్యోదయం చీకటిగానూ
చీకటి పండువెన్నెలగానూ
వెన్నెలకాంతులు శూన్యమై
ఎడతెరపిలేని జడివానలా కురుస్తున్నాయి
వొక యుగారంభ భ్రాంతి
ఆశయాల పొరల్ని చీల్చుకొస్తుంది
మూగరోదనెల్నో ఆకాశం నిండా
పరచుకున్నాయి
ఎన్నో జలపాతాల్ని వొక్కబిందువుగా చేసి
గుండెనిండా నింపుకున్నాను.
కాంతిపొరలు రెటీనాలా తనువును కప్పి
అగ్నిపర్వతపు లావా లాంటి
ఉద్వేగాల్ని ప్రవహింపజేస్తున్నాయి
నిజాల నిప్పుల నడకే కదా
జీవితమంటే..!
అబద్ధాల అద్దాల మేడల్లో
జీవనచిత్రాలన్నీ మసకబారుతున్నాయి.
ఆయువును బంధించి ఆశల
ఆలింగనాల్ని
గాలి చొరబడనంతా చేసుకుందామంటే
తడారని సప్తవర్ణ ఛాయలు
వెక్కిరిస్తున్నాయి.
మనోనేత్రం నిండా ఉషస్సుల్లాంటి
వెలుగుల జిలుగులు
దేహం నిండా ఆవరించాయి.
వాలిచేసిన మోసం
శంభూకుడెందుకు చేయలేదో!
ఇప్పటికీ మనసులో ప్రవల్లికగానే
మిగిలి ముద్రితమైంది.
విధిరాత తలరాత లాంటి అశాస్త్రీయ
విభజనరేఖలు
ప్రయాణం నిండా కంటకాలై
పరచుకున్నాయి..
నిట్టూర్పు కొన్నిసార్లు
మధురంగానూ ఉంటుంది.
మది తేలిక పడే కొద్ది
సంక్లిష్టతలూ తేలికయ్యాయి..
కాలం ఎన్ని దోబూచులాడినా
రెప్పలసవ్వడి హెచ్చరిస్తూనే వుంటుంది.
అందుకే క్షణక్షణం పునీతమవ్వడానికి
సంసిద్ధుడౌతూనే వుంటాను..

**– కెంగార మోహన్**

## చివరి ఊహ



చుట్టూ వెతికితే ఏమీ దొరకదు
గుండె లోపలికి చేతులు జొనిపి
కాసేపు శూన్యాన్ని హత్తుకుని దుఃఖపడ్డాక
బయటంతా చీకటేనని నిందలు
మోపుతూ
లోపలే దాక్కోడం అతిపెద్ద చీకటి ఊబి
బండరాళ్లను నిర్వేదపు ఉలితో చెక్కుతూ
చేతులకెన్నో పదునైన గాయాలు!
రాయిపై రాయి.. రాయిపై రాయి...
ఇదొక కిటికీల్లేని
మహా ఇరుకు కారాగార నిర్మాణం!
వెల్తురు పోట్ల గాయాల గాలుల్ని
కోరుకుంటూనే
పలుగును అవతలకు విసిరేసే
నిస్సహాయత.
ఏదో ఓ రోజు ఈ నిర్లిప్తతపు
బందీఖానాలో
నిండా మునిగిపోకమునుపే
చేతి పిడికిలిలోకి పలుగు చేరాలనీ
వెలుతురి వరదలో రాళ్ళూ, నేనూ
కొట్టుకుపోయి
చెరో తీరం చేరాలనే చివరి ఊహ
భయమల్లా ఒక్కటే
ఊపిరైన ఊహ
ఈ బండరాళ్ల గుహాలో
జీవితఖైదీనేమోనని!

**– శ్రీ వశిష్ఠ సోమేపల్లి,**



శుక్రవారం వెలగపూడి సచివాలయం నాలుగవ బ్లాకులో ఎండోమెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికల్ వల్లవన్ ను ఆయన ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసిన స్నేహ సంస్థల అధినేత ,పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ చైర్మన్ డాక్టర్ కటికల శివభాగ్యరావు IRS vrs

# చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రైతుల రిలే నిరాహారదీక్షలు



తిరువతి జిల్లా, చంద్రగిరి ,సెప్టెంబర్ 22 (ప్రజాపాలన న్యూస్): మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ ను నిరసిస్తూ చంద్రగిరిలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలలో శుక్రవారం నియోజకవర్గ రైతులు దీక్షలో కూర్చొని సంఘీభావం తెలిపారు. చంద్రగిరి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని ఆధ్వర్యంలో చంద్రబాబు అరెస్ట్ ను ఖండిస్తూ "బాబు వెంటే మీమంతా" అనే నినాదంతో రిలే నిరాహారదీక్షలకు పలువురు మద్దతు పలికారు. వైసిపి నాయకుల పైచాచికత్వం అరాచకత్వాలపై ముప్పేట మాటల దాడి చేశారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ చంద్రగిరి శాసనసభ్యుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ద్వారా చంద్రబాబు నాయుడు జైలులో ఉంటున్న వీడియోలను తెప్పించుకొని పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ విషయాన్ని గత మూడు రోజులకు ముందు గూడూరు శాసనసభ్యులు ఆనం రామనారాయణ రెడ్డి కూడా చెప్పినట్లు గుర్తు చేశారు స్థానిక శాసనసభ్యుడు వీడియోలను పంపే బ్రోకర్ అవతారం దురదృష్టం అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను అదేవిధంగా నూతనంగా ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన జాతీయ స్థాయి నాయకుడైన చంద్రబాబును ఇబ్బందులకు గురిచేసి శునకానందం పొందుతున్న వారికి ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదని హెచ్చరించారు. గురువారం శాసనసభ స్పీకర్ సభలో ప్రవర్తించిన తీరు తెలుగుతనానికి అవమానకరమన్నారు. అధికారులు వైసిపి నాయకులకు దాసులుగా పని చేయటం సిగ్గుచేటని చెప్పారు. వైసీపీ నాయకుల పనితీరు ,ప్రవర్తన ప్రజలకు రోత పుట్టిస్తున్నదన్నారు. చంద్రబాబు నాయుడుకి పలు వర్గాల నుంచి లభిస్తున్న మద్దతుతో వైసిపికి చెడ్డీలు తడుస్తున్నాయని తెలిపారు. వారు ప్రవర్తించిన తీర్పు ప్రజల నుంచి అవమానకర సంఘటనలు ఎదురవుతాయని వైసిపి వారు ఎక్కడ బయటికి రావటం లేదన్నారు.రాష్ట్ర తెలుగు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శివకోటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కక్ష సాధింపు చేస్తున్న వైసిపి కక్ష సాధింపులోనే పతనమవుతుందని జోష్యం చెప్పారు .కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే చంద్రబాబు నాయుడు ను అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క చంద్రగిరిలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా సహజ వనరులను దోచుకున్నారని ఆరోపించారు. పాకాల నుంచి శ్రీకాళహస్తి వరకు వ్యాపించి ఉన్న స్వర్ణముఖి పరివాహక ప్రాంతంలో ఇసుకను ఎమ్మెల్యే అండ్ కో కంపెనీ దోచేసిందన్నారు. ఇన్ని అక్రమాలకు పాల్పడుతున్న వైసీపీ నాయకులు దర్జాగా బయట తిరుగుతుంటే,ఏ తప్పు చేయని చంద్రబాబు నాయుడు ను అరెస్ట్ చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా కోర్టులో చంద్రబాబు నాయుడు ఖచ్చితంగా గెలిచి తీరుతారని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి తాను చేసిన అరాచకత్వం కు 24 ఎన్నికలలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. మాజీ ఎంపీ టీసీ, తెలుగు మహిళా రైతు అనార్కలి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పాలనలో ఒక్కో రైతు 100 నుంచి 200టన్నుల చెరుకు పండించే వారని, 100 బస్తాలు వరి పంట సాగుచేసుకునే వారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి వ్యవసాయ పనులు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు హయాంలో సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు, పనిముట్లు అందజేశారని గుర్తు చేశారు. ఆవిధంగా రైతుల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టడం అన్యాయమ న్నారు. తెలుగు రైతుల కన్నీటి ప్రవాహంలో వైసిపి కొట్టుకు పోవడం ఖాయమని శాపనార్థాలు పెట్టారు. చంద్రబాబును విడుదల చేసేంత వరకు పోరాటం కొనసాగిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గం లోని చంద్రగిరి ,తిరుపతి రూరల్ ,రామచంద్రాపురం, పాకాల ,చిన్నగొట్టిగల్లు యర్రా వారి పాలెం మండలాల నుంచి వందలాదిమంది తెలుగు రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

# నేటి నుండే ఆసియా క్రీడలు..

(మొదటి పేజీ తరువాయి)

**క్రికెట్‌కు తొలిసారి..**

క్రికెట్‌కు ఈసారి ఆసియా క్రీడల్లో తొలిసారి చోటు దక్కింది. ఇంతకుముందు పురుషుల క్రికెట్‌కు మాత్రమే ఒకసారి చోటు దక్కగా.. ఈసారి పురుషుల, మహిళల క్రికెట్‌కు చోటు దక్కడం విశేషం. టి20 ఫార్మాట్‌లో జరిగే ఈ పోటీల్లో పురుషుల జట్టుకు రుతురాజ్ గైక్వాడ్, మహిళల జట్టుకు హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ రెండు విభాగాల్లోనూ భారత్‌కు స్వర్ణ పతకాలు దక్కడం ఖాయం. ఇక 21న మలేషియాపై ఘన విజయం సాధించిన మహిళలజట్టు ఇప్పటికే సెమీస్‌కు చేరింది. 25న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఇక పురుషుల క్రికెట్ పోటీలు సెప్టెంబర్ 27నుంచి ప్రారంభం కానుండగా.. అక్టోబర్ 7న జరిగే ఫైనల్‌తో ముగియనున్నాయి. ఐసిసి టాప్10 ర్యాంక్‌లో ఉన్న భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్ జట్లు నేరుగా క్వార్టర్‌ఫైనల్‌కు చేరగా.. గ్రూప్‌ఏ, బి, సి నుంచి ఒక్కో జట్టు లీగ్ దశ ముగిసిన తర్వాత క్వార్టర్‌ఫైనల్లో చోటు దక్కించుకోనున్నాయి.

ట్రాక్ అండ్ ఫీల్డ్‌లోనూ ఫేవరెట్‌గానే..

ఇక ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో 68మంది అథ్లెట్లు భారత్ తరఫున బరిలోకి దిగనున్నారు. ఈసారి అందరికళ్లూ నీరజ్ చోప్రా(జావెలిన్) పైనే ఉన్నాయి. 2018 జకార్తా వేదికగా జరిగిన ఆసియా క్రీడల్లో తొలిసారి స్వర్ణ పతకాన్ని చేజిక్కించుకొని నీరజ్.. నయా చరిత్రకు శ్రీకారం చుట్టాడు. టోక్యో ఒలింపిక్స్‌లోనూ స్వర్ణ పతకం సాధించినా.. ఇటీవల ముగిసిన డైమండ్ లీగ్‌లో రజిత పతకానికే పరిమితమయ్యాడు. స్క్వాష్‌లో దీపిక పల్లికల్, జోష్నా చిన్నప్ప పతకాలు సాధించగల క్రీడాకారులే.

టిటిలో గెలుపు..

టేబుల్ టెన్నిస్ పురుషుల, మహిళల విభాగాల్లో భారత్ శుభారంభం చేసింది. శుక్రవారం జరిగిన గ్రూప్ పోటీల్లో పురుషుల జట్టు 30తో యెమెన్, మహిళలజట్టు 32తో సింగపూర్‌ను ఓడించాయి. జి. సాథియాన్, హర్మీత్ దేశాయ్‌లతో కూడిన పురుషుల జట్టు తొలి మ్యాచ్‌లోనూ 31తో గెలిచింది. దీంతో ప్రి క్వార్టర్స్‌కు ఇరుజట్లు చేరాయి.

అరుణాచల్ ప్రదేశ్ క్రీడాకారులకు వీసా సమస్య

భారత్‌కు చెందిన అరుణాచల్ ప్రదేశ్ క్రీడాకారులకు వీసాను చైనా నిరాకరించింది. ఈ విషయమై భారత్ నిరసన వ్యక్తం చేసింది. ఈ క్రమంలో శనివారం జరిగే ప్రారంభ వేడుకలో పాల్గనకూడదని కేంద్ర క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్ నిర్ణయించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చైనా పర్యటనను ఆయన రద్దు చేసుకున్నట్లు తెలిసింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చి శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆసియా క్రీడల స్ఫూర్తిని చైనా ఉల్లంఘించిందన్నారు.

# పల్నాడులో ఇండో- ఇజ్రాయేల్ ప్రాజెక్టు ఏర్పాటుకు కేంద్రం ఆమోదం

**నకరికల్లు మండలం, గుండ్లపల్లి గ్రామంలో 25.57ఎకరాల్లో ప్రాజెక్టు నిర్మాణం**

**తక్కువ నీటి లభ్యతతో, రసాయనాలు వాడకం తక్కువగా వ్యవసాయం చేయుటకు**

**మేలైన రకం విత్తనాల తయారీ విధానాలను, సాంకేతికతలు రైతులకు అందించటమే ఈ ప్రాజెక్టు లక్ష్యం**

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వారీగా రెండవదిగా పల్నాడులో ఏర్పాటు అవుతున్న ఈ ప్రాజెక్టు**

**మెట్ట అధికంగా ఉండే పల్నాడులో.. ఈ ప్రాజెక్టు వల్ల ఎంతో మేలు**

**ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు ఎంతో కృషి చేసిన ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి ప్రాజెక్టు ప్రాధాన్యతను తీసుకెళ్లిన ఎంపీ**

**కొన్ని నెలల క్రితం ఈ ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించిన కేంద్ర బృందం**

**నేడు పల్నాడులో ప్రాజెక్టు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్**



**ఈ ప్రాజెక్టులోని కొత్త విధానాలతో రైతులకు అధిక దిగుబడులు సాధ్యం : ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు**

**అత్యంత త్వరగా ఈ ప్రాజెక్టు స్థాపన జరిగేలా కృషి చేస్తాం : ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు**



పల్నాడు జిల్లా .నరసరావుపేట. సెప్టెంబర్ 22( ప్రజా పాలన ప్రతినిధి.): వ్యవసాయమే ప్రధాన ఆధారితంగా ఉండే పల్నాడు ప్రాంతంలో రైతులు వేలు కలిగించేలా కొత్త ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. సాగులో సరికొత్త విధానాలను, సాంకేతికతలు రైతులకు అందించే కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఇండో - ఇజ్రాయేల్ ప్రాజెక్టు పల్నాడులో నిర్మాణం కానుంది. పల్నాడులోని నత్తెనపల్లి నియోజకవర్గం, నకరికల్లు మండలం, గుండ్లపల్లి గ్రామ సమీపంలో మొత్తం 25.57ఎకరాల్లో అత్యాధునిక పరికరాలతో కూడిన ఈ వ్యవసాయ ప్రాజెక్ట ఏర్పాటవ్వనుంది. ప్రధానంగా మిర్చి, కూరగాయల సాగుకు సంబంధించిన విధానాలు రైతులకు అందనున్నాయి. పల్నాడులో ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ఎంతో కృషి చేసారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద పల్నాట ఈ ప్రాజెక్టు ఏర్పాటు ప్రాధాన్యతను వివరించగా,, గుండ్లపల్లి వద్ద నిర్మాణానికి భూమి కేటాయింపు జరిగింది. కొన్ని నెలల క్రితం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కేంద్ర బృందం, ఇజ్రాయేల్ దేశ ప్రతినిధి కూడా ప్రాజెక్టు స్థాపించబోయే భూమిని పరిశీలించి, అనువైన భూమిగా సుముఖత వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంలోని హార్టికల్చర్ విభాగం ఈ ప్రాజెక్టు నిర్మాణ ప్రతిపాదనలు కేంద్రానికి పంపగా, దీని ఏర్పాటు కోసం కేంద్రం వద్ద శ్రీకృష్ణదేవ రాయలు చేసిన కృషి వలన ప్రాజెక్టుకు నేడు ఆమోదం లభించింది.

ప్రాజెక్టులోని వివరాలు :

సాగులో అధిక దిగుబడులు అందించే విధానాలను, సాంకేతికతలపై.. అవగాహన, శిక్షణ కల్పించేదుకు అన్ని సదుపాయాలతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నందు ల్యాబ్ నిర్మాణం చేస్తారు.. ఈ ల్యాబ్ ద్వారా రైతులకు సాగులోని మెలుకువులను నేర్పుతారు. దీని ద్వారా వారు తమ వ్యవసాయంలో ఆ విధానాలు అమలు చేసి అధిక దిగుబడులు పొందుటకు వీలు కల్గుతుంది. అతి తక్కువ నీటి లభ్యతతో, తక్కువ మోతాదులో ఎరువులను, రసాయనాలు వాడి.. సాగులో అధిక దిగుబడి పొందేందుకు గాను, వినూత్న సాంకేతికతలు వాడి మేలు రకం విత్తనాలు, వంగడాలను తయారు చేసుకునే ఇజ్రాయేల్ దేశపు విధానాలను, టెక్నాలజీలను .. మన రైతులకు ఈ ప్రాజెక్టు ద్వారా వివరిస్తారు. విధానాల్లోని మెలుకువలను రైతులకు పూర్తిగా అవగాహన కల్పించేలా అన్ని సదు పాయాలను ఒక చోట సమకూరుస్తారు.

పల్నాడు ప్రాంతంలో నీటి లభ్యత తక్కువగా ఉంటుంది, సాగు శాతం ఎక్కువగా ఉంటుంది. ప్రధానంగా మిర్చి, ప్రత్తితో పాటుగా, కూరగాయలు, ఇతర మెట్ట పంటల పెంపకం అధికంగా ఉంటుంది. తక్కువ నీటి వాడకంతో సాగు చేసే ఈ ప్రాజెక్టు విధానాల ద్వారా పల్నాడు ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. ఇప్పటి వరకు ఉమ్మడి ఆంధ్రరాష్ట్రం వారీగా గతంలో తొలిసారి కుప్పంలో ఏర్పాటయ్యింది. ఇప్పుడు ఎంపీ కృష్ణదేవరాయలు కృషితో.. రెండవ సారి పల్నాడులో ఈ ప్రాజెక్టు పల్నాడులో ఏర్పాటు కానుంది.

ఈ ప్రాజెక్టులోని కొత్త విధానాలతో రైతులకు అధిక దిగుబడులు సాధ్యం: ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

మెట్ట అధికంగా ఉండే పల్నాడులో ఈ ఇండో- ఇజ్రాయేల్ ప్రాజెక్టు ద్వారా రైతులకు ఎంతో లబ్ధి జరుగుతుంది. మన రైతులు అధికంగా ఎరువులు వాడి సాగు చేయటం వల్ల.. దిగుబడి ఎక్కువ వచ్చినప్పటికీ .. సరైన ధర రావటం లేదు. ఈ ప్రాజెక్టుతో ఆ సమస్యకు తీరుతుంది. ఈ ప్రాజెక్టు స్థాపన జరిగి సాగులో మంచి ఫలితాలు వస్తే .. రైతులకు నమ్మకం కల్గి.. వారు ఈ కొత్త విధానాల వైపు మరలుతారు. ఈ ప్రాజెక్టును అత్యంత త్వరగా రైతులకు అందుబాటులోకి తీసుకుని వచ్చేలా కృషి చేస్తాను.

# సిఐడి కస్టడికి బాబు..

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం 1.30గంటల ప్రాంతంలో క్వాష్ పిటిషన్‌పై తీర్పును ప్రకటించిన హైకోర్టు న్యాయమూర్తి 'పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు' ఏకవాక్య తీర్పునిచ్చారు.అనంతరం కస్టడి పిటిషన్‌పై ఎసిబి కోర్టు తీర్పునిచ్చింది.

ఈ దశలో జోక్యం చేసుకోలేం : హైకోర్టు

చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టేస్తూ జస్టిస్ కె.శ్రీనివాస్‌రెడ్డి జారీ చేసిన తుది ఉత్తర్వులలో వివిధ అంశాలను పేర్కొన్నారు. భజనాల్ కేసు నుంచి నిహారిక ఇన్ఫ్రా కేసు వరకు సుప్రీం కోర్టు జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ఈ దశలో పిటిషన్‌లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేశారు. కేసు దర్యాప్తు దశలో ఉండగా మినీ ట్రయిల్ చేసేందుకు ఆస్కారం లేదన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసు 2021 డిసెంబర్ 09న నమోదు అయ్యిందని, దర్యాప్తు సంస్థ 140 మంది సాక్షులకుపైగా సీఐడీ విచారణ చేసిందని, నాలుగు వేలకు పైగా పత్రాలను దర్యాప్తు సంస్థ సేకరించిందని, ఇలాంటి ప్రాథమిక దశలో కోర్టుల జోక్యానికి ఆస్కారం లేదన్నారు. నిధుల దుర్వినియోగం వ్యవహారం తేలాల్సివుందని, దర్యాప్తు జరుగుతోందని గుర్తు చేశారు.

అవి ఆరోపణలే : చంద్రబాబునాయుడు

జ్యుడిషియల్ రిమాండ్ శుక్రవారం ముగియడంతో చంద్రబాబును వర్చ్యువల్ పద్ధతిలో శుక్రవారం ఉదయం ఎసిబి కోర్టు విచారించింది. ఈ సందర్భంగా సిఐడి కస్టడి కోరుతోందని, దీనిపై అభిప్రాయం తెలపాలని న్యాయమూర్తి కోరడంతో బాబు మాట్లాడుతూ తనపై ఉన్నవి కేవలం ఆరోపణలు మాత్రమే అని తెలిపారు. తనకు కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా అన్యాయంగా అరెస్ట్ చేశారని కోర్టుకు తెలిపారు. జైలులో వుంచి తనను మానసిక క్షోభకు గురిచేస్తున్నారని అన్నారు. 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయజీవితం తనదని పేర్కొన్నారు. ' నాతప్పు వుంటే విచారణ జరిపి అరెస్ట్ చేయాల్సింది. అన్యాయంగా అరెస్ట్ చేశారు. ఇది నా బాధ. నా ఆవేదన . నా ఆక్రందన. ఈ వయస్సులో నాకు పెద్ద పనిష్మంట్ ఇచ్చారు. అయినా, చట్టం ముందు అందరూ సమానమేనని నమ్ముతాను. చట్టాన్ని గౌరవిస్తాను . న్యాయం గెలవాలి.' అని చంద్రబాబు న్యాయమూర్తికి తెలిపారు.

# రెండోరోజు అదే తీరు..

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ సైకో జైలులో ఉన్నాడని, ఖైదీ నెంబరు 7691 అంటూ మాట్లాడారు. దీంతో సభలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. సభలో గందరగోళ పరిస్థితులు ఏర్పడటం, టిడిపి, వైసిపి సభ్యుల మధ్య ఉద్రిక్తత పెరుగుతుండటంతో స్పీకర్ తమ్మినేని సభ ప్రారంభమైన 15 నిమిషాలకే సభ వాయిదా వేశారు. సభ తిరిగి ప్రారంభమైన వెంటనే సైకో జగన్ డౌన్ డౌన్, సైకో పాలన పోవాలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఇదే సందర్భంలో టిడిపి సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, బెందాళపు అశోక్‌లు సభను వీడియో తీశారు. వీడియోలు తీసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ చీఫ్ విప్ ప్రసాద్‌రాజు కోరారు. వీడియోలు తీసిన ఇద్దరు సభ్యులను ఈ సెషన్ సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. ఈ సమయంలోనే టిడిపి సభ్యులు విజిల్స్ ఊదారు. బాలకృష్ణ కూడా విజిల్స్ ఊదుతూ కనిపించారు. దీంతో సభలో కొద్ది సేపు ఏమి జరుగుతుందో అర్థంకాని పరిస్థితి నెలకొంది. గందరగోళం మధ్యలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు చేసిన తప్పును ఇతరులపైకి నెట్టివేసి చంద్రబాబును బేషరతుగా కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. దమ్ము ధైర్యం ఉంటే స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు అవినీతిపై మాట్లాడదామని సవాల్ విసిరారు. దీంతో సభలో మరో సారి ఉ ద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అదే సందర్భంలో టిడిపి ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తున్నట్లు స్పీకర్ తమ్మినేని సీతారామ్ ప్రకటించారు. అనంతరం సభను మరో సారి వాయిదా వేశారు. టిడిపి సభ్యులు బయటకు వెళ్లే క్రమంలో సైకో పోవాలని, సైకో పోవాలి- సైకిల్ రావాలి, సేవ్ డెమోక్రసీ అంటూ నినాదాలు చేశారు.

# 434 స్టాఫ్ నర్సుల భర్తీకి నోటిఫికేషన్..

(మొదటి పేజీ తరువాయి)

అకడమిక్, ప్రొఫెషనల్, టెక్నికల్ అర్హతల్ని దరఖాస్తుదారులు కలిగి ఉండాలన్నారు. వెయిటేజ్‌ను లెక్కించడానికి జీఎన్‌బీ/బీఎస్సీ నర్సింగ్ పూర్తయిన తరువాత వెయిటింగ్ పిరియడ్‌ను వెయిటేజీ కోసం తీసుకోబడుతోందన్నారు. నిర్ణీత అర్హతకు సమానమైన అర్హత కలిగి ఉంటే ప్రభుత్వ ఉత్తర్వుల కాపీని దరఖాస్తుకు తప్పనిసరిగా జత చేయాల్సిందిగా సూచించారు. లేదంటే ఆ దరఖాస్తుల్ని తిరస్కరించనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు దారుల వయసు గరిష్టంగా 42 సంవత్సరాలకు మించరాదన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదు సంవత్సరాలు మాజీ సైనికుల కోసం మూడు, వికలాంగులకు పది సంవత్సరాలు చొప్పున వయోపరిమితితో సడలింపు ఇవ్వడం జరుగుతోందన్నారు. ఓసీ అభ్యర్థులు రూ.500, ఎస్సీ,ఎస్టీ, బీసీ వికలాంగ అభ్యర్థులు రూ.300 దరఖాస్తు ప్రాసెసింగ్ ఫీజు కోసం సంబంధిత ప్రాంతీయ డైరెక్టర్ అండ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ పేరున డీడీ తీయాల్సిందిగా హెల్త్ డైరెక్టర్ రామిరెడ్డి సూచించారు. పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌లో నోటిఫికేషన్‌ను పరిశీలించాలన్నారు.

# మాదిగలను మోసం చేసిన వాళ్ళు మూల్యం చెల్లించక తప్పదు

## గోనెగండ్లలో...13 వ రోజు కొనసాగిన ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు
## రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టిన ఎమ్మార్పీఎస్ శ్రేణులు
## డప్పుల దరువుతో నిరసన తెలిపిన డప్పు కళాకారులు



గోనెగండ్ల ప్రజాపాలన ప్రతినిధి : షెడ్యూల్ కులాల ఉమ్మడి రిజర్వేషన్లలో జనాభా దామాషా ప్రకారం ఏబిసిడి వర్గీకరణ చేస్తామని మాదిగలకు హామీ ఇచ్చి మోసం చేసిన వాళ్లు 2024 ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహల్లి పసేద్దుల మహదేవ్ మాదిగ హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలని కోరుతూ చేపట్టిన మాదిగల నిరసన దీక్షలు శుక్ర వారం 13వ రోజు కొనసాగింది. పార్లమెంటు సమావేశాలు చివరి రోజు కావడంతో ఎమ్మార్పీఎస్ తో పాటు బేడ, బుడగజంగాలు, వికలాంగులు, ఎరుకల కులస్తులు, డప్పు కళాకారులు ఎమ్మార్పీఎస్ దీక్షకు మద్దతుగా.. మండల కేంద్రమైన గోనెగండ్లలో ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.

దీక్షా శిబిరంలో డప్పుల డప్పు కళాకారులు నిరసన తెలియజేశారు. 13వ రోజు టిడిపి నేత, న్యాయవాది వెంకటేశ్వర్లు దీక్షలను సందర్శించి ఉద్యమకారులకు నిమ్మరసం అందజేసి దీక్షలను విరమింప చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎస్సీ 59 ఉపకులాలలో రాజ్యాంగపరమైన రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం అమలు జరగాలంటే ఏబిసిడి వర్గీకరణ చేయాల్సిందేనని బి. ఎన్.లోకూర్ జాతీయ కమిషన్, జస్టిస్ రామచంద్రరాజు కమిషన్, జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్లు స్పష్టంగా నివేదికలు కేంద్రానికి సమర్పించినప్పటికీ నాడు కాంగ్రెస్, నేడు బిజెపి పార్టీ లు రాజకీయంగా మరియు ఉన్నత ఉద్యోగ వర్గంగా బాగా ఎదిగిన మాలల్లోని కొంతమంది స్వార్థపరుల నుండి వచ్చిన ఒత్తిడికి తలొగ్గి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించకుండా మాదిగ ఉపకులాలకు తీరని అన్యాయం చేస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ సాధించుకునేంతవరకు కృష్ణ మాదిగ నాయకత్వంలో.. ఉమ్మడి రాష్ట్రాలలో పోరాటాలను ఉధృతంగా చేస్తామని పేర్కొన్నారు. ఈ దీక్షల్లో... వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు సోమన్న, నాగశేషమ్మ, సరోజమ్మ, బేడ,బుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు నరసింహుడు బుడగ జంగం, భీమన్న బుడగ జంగం, ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు ఎరుకల మునెప్ప, ఎరుకల లక్ష్మి, డప్పు కళాకారుల సంఘం నాయకులు చిన్న బజారి, పోగుల రంగన్న, హనుమంతు, ఎమ్మార్పీఎన్ గోనెగండ్ల మండల ప్రధాన కార్యదర్శి నరసింహుడు మాదిగ, గోనెగండ్ల నరసింహులు మాదిగ తదితరులు ఉన్నారు.

## ఒమిక్స్ సంస్థతో వై.ఎన్.కళాశాల ఒప్పందం




నరసాపురం, సెప్టెంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి) : భీమవరంకు చెందిన ఒమిక్స్ నెక్స్ట్ జెన్ లెబొరేటరీస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థతో స్థానిక వై.యన్. కళాశాల ఒప్పందం చేసుకున్నట్లు కళాశాల యాజమాన్యం తెలిపారు. ఈ ఒప్పందం ప్రకారం తమ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు స్టూడెంట్స్ ప్రాజెక్ట్స్ పై శిక్షణ ఇవ్వడం మరియు ఎంప్లాయ్ బిలిటి స్కిల్స్ పెంపొందించే విధంగా అవగాహన కల్పించటం, కేంపస్ ప్లేస్మెంట్స్ ను కల్పించడం, వర్కషాప్స్ నిర్వహించడం, స్టూడెంట్స్ కు స్టార్ట్-అప్స్ పై అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఒమిక్స్ జెన్ లెబొరేటరీస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె.మురళీకృష్ణ తెలిపారు. సంస్థ ఎక్జిక్యుటివ్ డైరెక్టర్ డాక్టర్ పి. మధుబాబు మాట్లాడుతూ నర్సింగ్ కోర్సులు, ఫార్మా కోర్సులు, మెడికల్ అండ్ హెల్త్ టెక్నాలజీలలో వస్తున్న మార్పులకు అనుగుణంగా అవగాహన కల్పించడం, హెల్త్ కేర్, మెడికల్ చెకఅప్ టెస్టింగ్ లకు ఉన్న డిమాండ్ పై అవగాహన కల్పించడం, సర్టిఫికేట్ కోర్సులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెట్ డాక్టర్ చినమిల్లి సత్యన్నాయణరావు మాట్లాడుతూ ఈ సంయుక్త ఒప్పందం ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ప్రస్తుత పోటి ప్రపంచంలో ఉపాదిపొందుటకు కావలసిన నైపుణ్యాలను పెంపొందించుకొనే విదంగా శిక్షణ అవకాశాలను కల్పిండం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.పి.వి. అప్పారావు, డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ చింతపల్లి కనకారావు, బెజవాడ వెంకటరత్నం, డాక్టర్ ఎల్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉండవల్లి అరుణ్ కుమార్ కాదు..
## ఊసరవల్లి అరుణ్ కుమార్



చిత్తూరు, సెప్టెంబర్ 22 (ప్రజాపాలన న్యూస్): ఉండవల్లి అరుణ్ కుమార్ తనకు తాను స్వయంగా ప్రకటించుకున్న మేధావి తప్ప నిజమైన మేధావి కాదని ఆయన ఉండవల్లి అరుణ్ కుమార్ అనడం కన్నా కూడా ఊసరవెల్లి అరుణ్ కుమార్ అనటమే మేలని. వైసీపీ నాయకులు విసిరేటువంటి కుక్క బిస్కెట్లు లొంగి ఈరోజు చంద్రబాబు నాయుడు గారి పైన బురద చల్లాలని కేసును సీబీఐ అప్పజెప్పాలని పిల్ వేయటం విచారకరమని, లక్ష కోట్ల రూపాయలు జగన్మోహన్ రెడ్డి దోచుకుంటే చూస్తూ ఊరుకున్నటువంటి ఉండవల్లి అరుణ్ కుమార్ ఆరోజు పిల్ ఎందుకు దాక దాఖలు చేయలేదని తెలుగుదేశం పార్టీ పక్షాన సూటిగా ప్రశ్నిస్తున్నామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డాక్టర్ సప్తగిరి ప్రసాద్ అన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి మద్యం కుంభకోణమైతే ఏమి, ఇసుక కుంభకోణం అయితే ఏమి, గ్రానైట్ కుంభకోణాలు అయితే ఏమీ, ఎర్రచందనం స్మగ్లింగ్ ద్వారా లక్షలాది కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం జరిగితే,పిల్ వేయని ఉండవల్లి అరుణ్ కుమార్ ఈరోజు పెద్ద దేశభక్తుడు మాదిరిగా బిల్డప్ ఇవ్వటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈయన వైసీపీకి బీ టీం లాగా వ్యవహరిస్తున్నారన్నారు. ఉండవల్లి అరుణ్ కుమార్ లాంటి వాళ్లు పేటీఎం బ్యాచ్ రాష్ట్రంలో చాలామంది జగన్ మోహన్ రెడ్డి ఇచ్చినటువంటి పేమెంట్ కి లొంగిపోయి ఈరోజు చంద్రబాబు నాయుడు గారి పైన పిల్ వేయడం జరిగిందని. ఉండవల్లి అరుణ్ కుమార్ దమ్ముంటే రాష్ట్రంలో జరిగినటువంటి మద్యం కుంభకోణం పైన, ఇసుక కుంభకోణం పైన, ఎర్రచందనం స్మగ్లింగ్ పైన, ఫిల్మ్ వేసే దమ్ము ఉందా అని చెప్పి సూటిగా ప్రశ్నిస్తున్నాం అన్నారు. విలేకరుల సమావేశంలో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ ,జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి అమర్నాథ్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు తాసిల్దార్ఎస్ మాధవ రాజు సభ్యులు ఎంపీటీవో సుధాకర్ కి సన్మానం



చిత్తూరు జిల్లా, చౌడేపల్లి, ప్రజాపాలన న్యూస్: చౌడేపల్లి మండల స్థాయిలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీస్ ఇతర కులాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహమునకు పుంగనూరు శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ మంత్రివర్యులు డాక్టర్ శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా కలెక్టర్ ద్వారా ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ చిత్తూరు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి లక్ష్మి 13 లక్షలు నిధులు మంజూరు కొరకు ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ రాష్ట్ర కమిషనర్ వారికి ఉత్తర్వులు పంపినట్లు ఎస్ మాధవ రాజు తాసిల్దార్ వారికి ఉత్తర్వులు పంపారు ఈరోజు డీలర్ సమావేశంలో ఎస్ మాధవ రాజు తాసిల్దారు ఈ విషయాన్ని తెలిపినారు డీలర్ సమావేశంలో డీలర్స్ సన్మానించారు విగ్రహానికి సహకరించిన పుంగునూరు వైయస్సార్ పార్టీ ఇన్చార్జ్ పెద్దిరెడ్డి అన్న గారు సహకారంతో జరిగినది విగ్రహానికి సహకరించిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మౌంటరింగ్ కమిటీ చైర్మన్ మండల ఎంపీపీ గాజుల రామ్మూర్తి సభ్యులు జడ్పిటిసి ఎన్ దామోదర్ రాజు ఎంపీడీవో సుధాకర్ సాంఘిక సంక్షేమ శాఖ పుంగనూరు అధికారి నర్సింహులు ఎస్సీ ఎస్టీ మౌంటెన్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు ఎక్స్ ఎంపీపీ మండల వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు కమిటీ సభ్యులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లాజర్ వైయస్ ఎంపీపీ నరసింహారెడ్డి మిద్దింటి కిషోర్ డీలర్ రాధా కురపతి శ్రీనివాసులు డీలర్స్ పాల్గొన్నారు

## తేలు కుట్టి బాలిక మృతి



గోకవరం ప్రజా పాలన సెప్టెంబర్ 22: తేలు కుట్టడంతో 7 సంవత్సరాల బాలిక మృతి చెందిన సంఘటన తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం, రంపయర్రంపాలెం లో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన నూకతట్టు శ్రీను, ప్రశాంతి దంపతుల కుమార్తె తభితకు 7సంవత్సరాల వయస్సు.గ్రామ లో ఎం.పీ పి.స్కూల్ 1తరగతీ చదువుతున్నది. స్కూల్ నుంచి ఇంటికి వెళ్లి ఆడుకుంటున్న సమయంలో తేలు కుట్టడంతో స్థానిక ఆర్ఎంపి డాక్టర్ దగ్గరికి తీసుకు వెళ్ళగా ఆర్ఎంపీ వైద్యం అనంతరం. గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యం అనంతరం. మెరుగైన వైద్యం అందించడం కోసం రాజమండ్రి ప్రభుత్వా ఆసుపత్రికి తీసుకువెళ్లగా రాత్రి 7 నుంచి 12 గంటల వరకు వైద్యం అనంతరం బాలిక పరిస్థితి విషమించడంతో బాలిక కు మెరుగైన వైద్యం అందించడం కోసం హుటాహుటీన కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు. గురువారం సాయంత్రం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో బాలిక మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు . శ్రీను ప్రశాంతి ముద్దుగా పెంచుకున్న తన కుమార్తె చనిపోవడంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరాయ్యారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు



తిరుపతి జిల్లా, చంద్రగిరి, సెప్టెంబర్ 22 (ప్రజాపాలన న్యూస్): చంద్రగిరి మండలంలో ప్రజలు వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్నారు. పండుగ రోజున రకరకాల వినాయక స్వాములు ప్రతిమలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనం రోజున వినాయక స్వామికి ప్రత్యేకంగా చేసిన లడ్డూలను వేలం వేస్తారు ఈ వేళలో లడ్డూలు చేసికించుకోవడానికి భక్తులు పోటీపడతారు. స్వామివారి లడ్డు చేసి పెంచుకున్న వారికి అన్ని శుభాలే జరుగుతాయని భక్తుల విశ్వాసం. అందుకే ఈ లడ్డూలను వేల రూపాయల నుంచి లక్షల రూపాయల వరకు వేలంలో పాడి చేజిక్కించుకుంటారు. ఈ క్రమంలోనే ఏ. రంగంపేట పంచాయతీ సాయినాథ్ నగర్ బాలికల వసతి సముదాయ యజమానులు కలిసి వినాయక చవితి జరుపుకొని ఐదవ రోజు నిమజ్జన కార్యక్రమం జరిపారు. కార్యక్రమానికి ముందు స్వామివారికి సమర్పించిన 10 కేజీల లడ్డుని సాయినాథ్ నగర్ లో వేలం వేశారు. ఈ వేలంలో కిలారి రూపేంద్ర నాయుడు 1,60,000 రూపాయలకు చేజిక్కించుకున్నాడు. అనంతరం స్వామి వారిని ఊరేగింపుగా కళ్యాణి డ్యామ్ జలాశయంలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో బాలికల వసతి సముదాయ యజమానులు... వసతి సముదాయంలో ఉన్న బాలికలు పాల్గొన్నారు.

## కళాకారుల నుంచి దరఖాస్తులకు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆహ్వానం

**దరఖాస్తు చేసుకోవడానికి చివరి గడువు అక్టోబర్ 10**
**నక్సల్ ప్రభావిత ప్రాంతాలు, 50 శాతం మంది మహిళలు, ఎస్.సి, ఎస్.టి.లు ఉన్న కళాబృందాలకు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు**

ప్రజాపాలన, స్పెషల్ కరస్పాండెంట్ : భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ తరుపున మూడు సంవత్సరాల పాటు కళాజాతాల నిర్వహణ కోసం వ్యక్తిగతంగా లేదా బృందాలుగా కళాకారుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ఆంధ్రప్రదేశ్ రీజియన్ జాయింట్ డైరక్టర్ పి.రత్నాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. పది మందికి పైగా కళాకారుల బృందం అయితే రెండువేల రూపాయలు, బృందంలో పది మంది లోపు ఉన్నట్టయితే కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే రిజిస్ట్రేషన్ ఫీజు మొత్తాన్ని డి.డి.గా DDO, CBC, Visakhapatnam' పేరిట విశాఖపట్నంలో చెల్లుబాటు అయ్యే విధంగా చెల్లించవలసి ఉంటుందని ఆయన తెలిపారు. దరఖాస్తులను అక్టోబర్ పదవ తేదీ సాయంత్రం ఆరు గంటల లోపు అందే విధంగా "ది జాయింట్ డైరక్టర్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, కేంద్ర సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖ, 2వ అంతస్తు, సి.జి.ఓ. కాంప్లెక్స్, ఆటోనగర్, విజయవాడ – 500007 (ఆంధ్రప్రదేశ్)" చిరునామాకు పంపాల్సి ఉంటుందన్ని రత్నాకర్ తెలిపారు. నక్సల్ ప్రభావిత శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి ప్రాంతాల కళాకారులకు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు ఉంటుందని ఆయన తెలిపారు. అలాగే బృందంలో యాభై శాతం మంది మహిళలు (మహిళా బృందాలైనా), ఎస్.సి, ఎస్.టి. కళాకారులు ఉన్న వారికి కూడా రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు ఉందని, అవకాశాన్ని కళాకారులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు www.davp.nic.in లేదా www.cbcindia.gov.in వెబ్ సైట్ లలో నోటిఫికేషన్ ను చూడవచ్చని రత్నాకర్ పేర్కొన్నారు.

## బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం




ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి ఎమ్మిగనూరు బీఎస్పీ ప్రాంతీయ కార్యాలయం నందు అక్టోబరు 12వ తేదీన జరగబోయే బహుజన రాజ్యాధికార చైతన్య సభలను గూర్చి బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు గిరిపోగు జైరాజు గారు పార్టీ కమిటీ సభ్యులకు వివరించడం జరిగింది. ముందుగా కోడుమూరు నియోజకవర్గం లో అక్టోబర్ 12 న జరుగుతాయని, అలాగే ప్రతి నియోజకవర్గంలో కూడా బహుజన రాజ్యాధికార చైతన్య సభలను జరపాలని నిర్ణయించడం జరిగింది. కర్నూలు జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో కూడా బహుజన రాజ్యాధికార చైతన్య సభలను జరిపి ఇంటింటి బిఎస్పి కార్యక్రమం చేపట్టాలని బహుజన సమాజ్ పార్టీ గురించి ప్రతి ఒక్క ప్రజకు అవగాహన కల్పించి బహుజన్ సమాజ్ పార్టీ ని అధికారంలోకి తీసుకురావాలని జిల్లా అధ్యక్షులు జైరాజు వివరించడం జరిగింది. అలాగే బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి ఎర్రన్న ముందుగా జరగబోయే కోడుమూరు నియోజకవర్గంలో జరిగే బహుజన సమాజ్ పార్టీ బహుజన రాజ్యాధికార చైతన్య సభలకు ప్రతి నియోజకవర్గం నుండి ప్రజలను పెద్ద ఎత్తున తరలించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రన్న కమిటీ సభ్యులకు అన్ని నియోజకవర్గాల అధ్యక్షులకు వివరించడం జరిగింది. ఈ సమావేశమునకు ఎమ్మిగనూరు అసెంబ్లీ అధ్యక్షులు ఆరె కంటి నాగరాజు , అలాగే అసెంబ్లీ ఇన్చార్జ్ అంద్రి బంగారప్ప , ఉపాధ్యక్షులు గర్జి ప్రసాద్, ఎమ్మిగనూరు తాలూకా సెక్రెటరీ యాకోబు ,గోనెగండ్ల మండల అధ్యక్షులు అనుమన్న , బివిఎఫ్ కన్వీనర్ చంద్రన్న లు మరియు పార్టీ కార్యకర్తలు ఈ సమావేశమునకు పాల్గొనడం జరిగింది.

## నిజాయితీకి నిలువెత్తు దర్పణం శ్రీవల్లి



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 22: నిజాయితీకి నిలువెత్తు సాక్ష్యంగా పని చేసిన పద్మనాభం మండల ఎమ్మార్వో శ్రీవల్లిని అందరూ కొనియాడుతున్నారు. పేదల పాలిట పెన్నిధిగా అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించే ధీర మహిళగా తనదైన ముద్ర వేసుకున్నారు శ్రీవల్లి. నీతి నిజాయితీకి పోయే ఆమెను కొంతమంది అక్రమార్కులు కలిసికట్టుగా చేరి ఆమెను ఎలాగైనా వేరేచోటకు పంపించేయాలని పథకం పన్నారు. అదే అదునుగా స్థానిక ఎమ్మెల్యే సహకారం తీసుకుని పై స్థాయిలో పావులు కదిపారు. చివరకు వారు అనుకున్నదే అయింది. ఫలితంగా శ్రీవల్లికి బదిలీ వేటు వేసి గాజువాక మండలానికి పంపించారు. ఈ పరిణామంతో అక్రమార్కులు సంబరాలు చేసుకుంటున్నారు. భూకబ్జాలు, వైట్ కాలర్ నేరాలకు పాల్పడే అక్రమార్కులు యధాలాపంగా వారి పని కానిస్తున్నారు. కేవలం ఆరు నెలల వ్యవధిలోనే శ్రీవల్లిని బదిలీ చేయడం పట్ల పలువురు విస్మయం చెందుతున్నారు. ఈ ఏడాది మార్చి 31వ తేదీన పద్మనాభం ఎమ్మార్వో గా బాధ్యతలు చేపట్టిన శ్రీవల్లి కొద్దికాలంలోనే రెవెన్యూ రికార్డులు సరిచేసి బాగోతాలను ఉన్నతాధికారులకు నివేదించారు. అసలైన పేదలకు మేలు కలిగేలా చూశారు. దీంతో మండల ప్రజల చేత సెహభాష్ అనిపించుకున్నారు. ఏది ఏమైనా శ్రీవల్లి తనదైన మార్క్ వేసుకున్నారని చెప్పవచ్చు.

## సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో "డిప్లొమా ఇన్ జర్నలిజం" కోర్సు

**"మాధ్యమాల అవసరాలు - కృతిమ మేధ " అంశంపైప్రొఫెసర్ ఈదర శ్రీనివాస రెడ్డి,ఇంజనీరింగ్ విభాగం డీన్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రసంగం.**

**సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు**

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యం లో "డిప్లొమా ఇన్ జర్నలిజం" కోర్సు విద్యార్థులతో పాటు, రాష్ట్రం లోని వర్కింగ్ జర్నలిస్టులకు నిర్వహిస్తోన్న ఆన్ లైన్ అవగాహనా తరగతుల్లో భాగంగా ఈ శనివారం (23-09-23) న, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంజనీరింగ్ విభాగం డీన్ ప్రొఫెసర్ ఈదర శ్రీనివాస రెడ్డి ప్రత్యేక ప్రసంగం ఇవ్వ నున్నారని ఆ సంస్థ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. "మాధ్యమాల అవసరాలు - కృత్రిమ మేధ " అనే అంశం పై శనివారం ఉదయం 9నుంచి 10 గంటల వరకు ప్రొఫెసర్ ఈదర శ్రీనివాస రెడ్డి ప్రసంగిస్తారని ఆ ప్రకటన లో చైర్మన్ పేర్కొన్నారు. "డిప్లొమా ఇన్ జర్నలిజం" కోర్సు విద్యార్థులు, వర్కింగ్ జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ గా తాము అధ్యక్షత వహిస్తామని, కోర్సు కోఆర్డినేటర్ ఎల్.వి.కె. రెడ్డి పరిచయ కర్తగా, మీడియా అకాడమీ కంటెంట్ ఎడిటర్ కె. శరత్ సమన్వయ కర్తగా వ్యవహరిస్తారని చైర్మన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ధ్యానంతోనే మంచి ఆరోగ్యం



నరసాపురం, సెప్టెంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి) :విశ్రాంత అధ్యాపకురాలు కళ్లేపల్లి స్వర్ణలత ఆధ్వర్యంలో పట్టణంలోని మాధవాయపాలెం వద్ద నిర్వహిస్తున్న విశ్వమైత్రి పిరమిడ్ ధ్యాన మందిరంలో గురువారం హిమాలయ యోగి, మరియు బయో ఎనర్జీ హీలరుగా పేరుగాంచిన ప్రముఖ యోగా గురువు యష్ శేఖర్, గ్రేట్ పిరమిడ్ మాస్టర్, వేదిక్ ఆస్ట్రాలజర్ అవార్డు గ్రహీత విశ్వనాథ్ లు పాల్గొని ధ్యానులకు ధ్యానంలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా యోగి యష్ శేఖర్ మాస్టర్ ధ్యానంలో మంచి ఫలితాలు సాధించటకు ధ్యానులకు తగిన మెలకువలను బోధించి ధ్యానం చేయించారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో కూడిన ధ్యానం చేయడం వల్ల మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చునని యష్ శేఖర్ తెలిపారు. దేశంలో ధ్యానరంగంలో ప్రముఖులుగా పేరుగాంచిన యష్ శేఖర్, విశ్వనాథ్ ల ఆధ్వర్యంలో ధ్యానంలో శిక్షణ పొందడం తమ అదృష్టంగా భావిస్తున్నామని పలువురు ధ్యానులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం విశ్వమైత్రి పిరమిడ్ వ్యవస్థాపకురాలు కళ్లేపల్లి స్వర్ణలత యష్ శేఖర్ ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## చంద్రబాబు ప్రాణాలకు పొంచి ఉన్న ముప్పు



భీమవరం, సెప్టెంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి) :తెదేపా అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుపై భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో స్థానిక తెదేపా కార్యాలయం వద్దనిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షను టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ ప్రారంభించగా టిడిపి నాయకులు కళ్ళకు కంతలు కట్టుకొని నిరాహారదీక్షలో నిరసన వ్యక్తం చేశారు. భీమవరం మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు సంఘీభావం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ చంద్రబాబును రిమాండులోఉంచిన రాజమండ్రి సెంట్రల్ జైలులో దవలేశ్వరానికి చెందిన గంజేటి వీరవెంకటసత్యనారాయణ 19 సంవత్సరాల యువకుడు డెంగ్యూ వ్యాధితో మృతి చెందాడని చాలామంది ఖైదీలు డెంగ్యూ ఇతర వ్యాధులతో బాధపడుతున్నారని ఇటువంటి వ్యాధులు వల్ల చంద్రబాబు ప్రాణానికి ముప్పు పొంచి ఉందని చంద్రబాబుకు ఏదైనా జరిగితే వైసిపి జగన్ ప్రభుత్వం భారీమూల్యం చెల్లించుకోవడం తప్పదని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టులో రాజకీయ కోణం ఉందని చంద్రబాబుని జైలు నుండి బయటికి రానికుండా కుట్రతో మరిన్ని తప్పుడు కేసులు పెట్టడం రాజకీయ కక్షచర్యలని న్యాయస్థానాలు గ్రహిస్తున్నాయన్నారు. కృష్ణబలిజ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యుడు గంట త్రిమూర్తులు తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ నాగబాబు మాట్లాడుతూ ఏపీలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి రాజారెడ్డి జగన్ రాజ్యాంగం నడుస్తుందనందున న్యాయదేవతకు కళ్ళు కట్టినట్లే వేమంతా కళ్ళకంతలతో నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో భీమవరం మండల పార్టీ అధ్యక్షుడు రేవు వెంకన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరి సుబ్బారావు భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి త్వరగా బెయిల్ మంజూరు కావాలని చంద్రగిరి మండలం, ఎ.రంగంపేటలోని మసీదులో ప్రార్థనలు చేసిన టీడీపీ నాయకులు**

## కార్వేటినగరం ప్రభుత్వ ఆసుపత్రిలో "ఆయుష్మాన్ భవః"



కార్వేటినగరం ప్రజాపాలన ప్రతినిధి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం తో ఐదు లక్షల వరకు ఉచిత భీమా సౌకర్యం మరియు దేశంలోని ప్రముఖ ఎన్నుకోబడిన ఆసుపత్రులలో ఉచిత వైద్యం మరియు ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత కొరకు1) బిపి షుగర్ మొదలైన వ్యాధులకు పరీక్ష , 2) ఫోన్ ద్వారా ఆరోగ్య చికిత్స,3) ఆయుష్మాన్ కార్డుల పంపిణీ4) యోగ శిక్షణ తరగతులు5) అన్ని రకాల పరీక్షలు మరియు జబ్బులకు ఉచిత మందులు పంపిణీ చేయడం మొదలైన కార్యక్రమాలను విడతల వారీగా నిర్వహించడం జరుగుతుందని ప్రతి పేదవాళ్లు వారి కుటుంబ సభ్యులకు ఆయుష్మాన్ కార్డులను పొందాలని ప్రతి ఒక వ్యక్తి షుగర్ బీపీ లాంటి ప్రాథమిక చెకప్ లు చేసుకొని కావలసిన మందులు ఉచితంగా పొందవచ్చు అని తెలిపారు, అలాగే మన జగనన్న ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నినాదంతో మన ప్రభుత్వం ఆరోగ్యశ్రీ లో దాదాపుగా 90% వ్యాధులను ఆరోగ్యశ్రీ కింద చేర్చిందని ఈరోజు ఆంధ్రప్రదేశ్లో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఆనందంగా ఉన్నారని ప్రతి ఒక వ్యక్తి షుగర్ బీపీ లాంటి ప్రాథమిక చెకప్ లు చేసుకొని కావలసిన మందులు ఉచితంగా పొందవచ్చు అని ఎంపీపీ శ్రీమతి బాలాజీ గారు తెలిపారు... ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి శ్రీ ధనంజయవర్మ , చైర్మన్ లోకనాధ రెడ్డి, ఎంపిడిఓ శ్రీ మురళీమోహన్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భాగ్యలక్ష్మి గారు డాక్టర్ శ్రుతి భార్గవి, డాక్టర్ మురళీ, డాక్టర్ శ్రుతి వాణి, %జీజూ% కన్వీనర్ పురందర్ , శంకర్ అన్న, సర్పంచి లోకానాధం నాయుడు, ఎక్స్ సర్పంచ్ అమిద్, శేఖర్, శేఖర్, దొరబాబు, మురళీ రెడ్డి, ప్రజలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## జగ్గంపేటలో చంద్రబాబు అక్రమ అరెస్టు కు నిరసనగా తొమ్మిదో రోజు రిలే నిరాహార దీక్షలు




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట సెప్టెంబర్ 22: జాతీయ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ "బాబుతో నేను" ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహారదీక్షలో భాగంగా గోకవరం మండలం రంప యర్రంపాలెం క్లస్టర్ ఇన్చార్జి ఉంగరాల రాము ఆధ్వర్యంలో రంప య ర్రంపాలెం, గంగంపాలెం, వెదురుపాక, గుమ్మల్ల దొడ్డి, గ్రామాల నుంచి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు జగ్గంపేట మెయిన్ రోడ్డు లోని ఎన్టీఆర్ కాంస్య విగ్రహం పక్కన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో రిలే నిరాహార నిరసన దీక్ష 9 వ రోజు కొనసాగాయి. ముందుగా నల్ల కండువాలు వేసి రిలే నిరాహార దీక్షలో కూర్చోబెట్టారు. ఈ రిలే నిరాహార దీక్షలకు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ, నవీన్ మాట్లాడుతూ ఈ సైకో జగన్ రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని అందుకే ప్రతిపక్షాలను టార్గెట్ చేస్తూ అక్రమ కేసులు పెడుతున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీకి అసెంబ్లీలో చర్చించే అవకాశాన్ని కూడా ఇవ్వకుండా స్పీకర్ తో మైకులు కట్ చేస్తున్నారని ఈ ప్రభుత్వానికి ప్రజలు తొందర్లోనే విముక్తి ప్రసాదిస్తారని రాబోయే సుస్థిరపాలనకు తెలుగుదేశం పార్టీని ఆదరించడానికి రాష్ట్ర ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, మంగ రౌతు రామకృష్ణ, ఉంగరాల రాము, కొత్త కొండబాబు, జీను మణిబాబు, సలాపు నలమహారాజు, నాగులపాటినారాయణకు మార్,కోట.సూరిబాబు, పిల్ల చంటిబాబు, ఏ గిసత్తిబాబు, కంద్రెగులనాగు, సీత.త్రిమూర్తులు, సత్యం . పెద్దబ్బులు,నారా.ప్రసాద్, గొంతిన.రామకృష్ణ.గొర్రెల.శ్రీను,శివాజీ,దత్తుడు, నున్నం నూకరాజు, ఏగులయ్య, బొర్ర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వారి వినాయక మహోత్సవాలు



పెనమలూరు, ప్రజా పాలన ప్రతినిధి : యనమలకుదురు శిరిడి సాయి కాలనీ శ్రీ ఇన్ఫ్రా స్ట్రక్చర్ వారి వినాయక మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కె శ్రీహర్ష చెప్పారు ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ తమ శిరిడి సాయి కాలనీలో మొట్టమొదటిసారిగా గణపతి మహోత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా శ్రీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వారి ఆధ్వర్యంలో మహోత్సవ కమిటీ ఏర్పడి ఈనెల 18 న వినాయక చవితి పండగ పర్వదినాన స్వామివారి విగ్రహ ప్రతిష్టాపనతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయని శ్రీహర్ష చెప్పారు. ఈ ఉత్సవాలలో యనమలకుదురు ప్రముఖులు, దాతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారన్నారు. ముఖ్యంగా స్థానిక శాసనసభ్యులు కొలుసు పార్థసారధి ఇచ్చిన ప్రోత్సాహం యువతకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందని వారు హర్షం వ్యక్తం చేశారు. తమ శిరిడి సాయి కాలనీలో నివాసాలు ఏర్పాటు చేసుకున్న అందరికీ స్వామివారి ఆశీస్సులు ఘనంగా ఉండాలని కోరుకుంటూ ఈ సంవత్సరం ఇక్కడ వినాయక మహోత్సవాలు ప్రారంభించామని శ్రీహర్ష అన్నారు. ఈరోజు 22వ తారీఖున అన్న సమారాధన కార్యక్రమం మరియు 23వ తేదీన ఊరేగింపు కార్యక్రమం జరుగుతుందని శ్రీహర్ష తెలిపారు ఈ కార్యక్రమానికి పెనమలూరు శాసనసభ్యులు పార్థసారథి అదేవిధంగా గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమానికి ఒక అండదండగా ఉన్నారని చెప్పారు. రేపు 23 వ తేదీ శనివారం జరుగు ఊరేగింపు కార్యక్రమంలో కాలనీ వాసులందరూ కుటుంబ సమేతంగా పాల్గొనాలని ఆయన కోరారు ఈ ఊరేగింపు అత్యంత వైభవంగా వివిధ వేషధారణలతో, తీన్మార్, డీజే వాయిద్యాలతో అంగరంగ వైభవంగా సంబరాలు జరుగుతాయని శ్రీహర్ష చెప్పారు ఇంకా అదే రోజు 23వ తేదీన శ్రీ సిద్ధి వినాయకుని లడ్డు వేలం పాట జరుగుతుందని ఈ వేలంపాటలో దాతలు అందరూ పాల్గొని వినాయకుని ఆశీస్సులు పొందాలని ఉత్సవ కమిటీ కోరింది ఇంకా ఈ సమావేశంలో నిర్వాహకులు ఎన్ వెంకట దుర్గారావు, ఉంగరాల మహేష్, యు రాజీవ్ వర్మ, వైవి రావు, కాపురాజు సాంబశివరావు, ఎం ఈశ్వర్, ఏ దీపక్, పి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న తెదేపా నిరసన దీక్షలు



నరసాపురం, సెప్టెంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి) : తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ చంద్రబాబు నాయుడుకు మద్దతుగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిర్వహిస్తున్న నిరసన దీక్షలలో భాగంగా శుక్రవారం తెదేపా పోలిట్ బ్యూరో సభ్యులు, శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్, నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, పార్టీ అబ్జర్వర్ గుత్తుల సాయి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఏ షరీఫ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ గత కొద్ది రోజులుగా రాష్ట్రంలోని ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ తమ పద్ధతుల్లో నిరసనలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్ గత నాలుగున్నర ఏళ్లుగా రాష్ట్ర అభివృద్ధిని పక్కన పెట్టి ప్రతిపక్ష నేతలపై దాడులు అక్రమ అరెస్టులతోనే కాలం గడిపారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికలలో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని షరీఫ్ అన్నారు. ఈ నిరసన దీక్షలో పలువురు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంభీరం పంచాయతీ నిధులతో టీ డీ పీ సర్పంచ్ బోర్లు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 22:విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలంలో బోయిపాలెం గంభీరం గ్రామపంచాయతీ లో ఈ రోజు అనగా 22/9/2023 శుక్రవారం ప్రెసిడెంట్ సమక్షంలో పంచాయతీ నిధులతో కింద కోమటిపాలెం గ్రామానికి సుమారు ఆరు లక్షల రూపాయలు వాటర్ బోర్, వాటర్ ట్యాంక్ మరియు ఇంటింటికి కులాలు వెయ్యడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో. వైస్ ప్రెసిడెంట్ , వార్డ్ మెంబర్స్, టిడిపి కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## 25 న మహాధర్నా జయప్రదం చేయండి: సిఐ.టి.యు




నందిగామ సెప్టెంబర్ 22 ప్రజా పాలన ప్రతినిధిరాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ స్యలు పరిష్కరించాలని 25 మహా ధర్నా జయప్రదం చేయాలని మున్సిపల్ కార్మికులు ఇంజనీరింగ్ వి భా గం నిరసన తెలియజేశారుఈసందర్భంగా సిఐటియు కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూఇంజనీరింగ్ విభా గంలో పనిచేస్తున్న కార్మికులందరికీ హెల్త్ అలవెన్స్ ఇ వ్వాలనిసమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనిఇం జనీరింగ్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలనిఇంజనీరింగ్ విభాగం లో పనిచేస్తున్న కా ర్మి కులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డి మాండ్ చేశారుఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభా గం కార్మికులు శీను, రవి, బాలు, మెకాయేలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబునాయుడు ని వెంటనే విడుదల చేయాలని దీక్ష



నందిగామ సెప్టెంబర్ 22 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణపరిధిలో రైతుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శుక్రవారం నాడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ,వెంటనే విడుదల చేయా లని బాబు కోసం మేము సైతంఅంటూ మాజీ శా స నసభ్యుల తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో కొనసాగు తున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా పదవరోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న తెదేపా ఐటీడీపీ,తెలుగు యువత నేతలకు జనసేన నేతలతో కలసి స్థానిక తెదేపా నేతలచే దండలను వేసి దీక్షను ప్రారంభింపజేసి వారి దీక్షకు నియోజకవర్గ పరిశీల కులు కనపర్తి శ్రీనివాసరావుతో కలసి సంఘీభావం తె లియజేసిన మాజీ శాసనసభ్యురాల తంగిరాలసౌమ్య ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూనారా చంద్రబా బు నాయుడు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారురిమాండ్ లో ఉన్న చంద్రబాబుకి కనీస సదుపాయాలు కూడా కల్పించకుండా తీవ్ర ఇబ్బందు లకు గురి చేస్తున్నారని ఎద్దేవా చేశారు నారా చేశారు చంద్రబాబునాయుడుని వెంటనే విడుదల చేయాల న్నారు.


## 52 రోజులుగా రాజన్న ఉచిత భోజన కార్యక్రమం



జగ్గయ్యపేట సెప్టెంబర్ 22 ప్రజా పాలన ప్రతినిధి ,ని యోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే,టిటిడి పాలకమం డలి సభ్యులు సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో నిరంతరం జరిగే విధంగా రాజన్న ఉచిత భోజన కా ర్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. నియోజకవర్గం నుండి పలు పనుల నిమిత్తం పట్టణానికి వచ్చిన వి ద్యార్థులు,ఉద్యోగులు, వ్యాపారస్తులు,వివిధ వృత్తుల కు చెందినవారు పట్టణానికి చెందిన నిరుపేదలు, అ నాథ వృద్ధులు,నిరాశ్రయు రాజన్న ఉచిత భోజనం చేశారు



# 522 కోట్లతో "గదర్ 2"




సన్నీ డియోల్, అమీషా పటేల్, ఉత్కర్ష్ శర్మ, గౌరవ్ చోప్రా, మనీష్ వాధ్వ, సిమ్రాట్ కౌర్ ప్రధాన పాత్రల్లో అనిల్ శర్మ దర్శకత్వం లో తెరకెక్కిన పీరియడ్ యాక్షన్ డ్రామా గదర్ 2. ఈ చిత్రం థియేటర్ల లో రిలీజై సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రం బాలీవుడ్ లో ఆల్ టైమ్ రికార్డు లను క్రియేట్ చేస్తుంది. ఈ సినిమా ఇప్పటి వరకూ 522 కోట్ల రూపాయల వసూళ్లను రాబట్టింది. ఆరో వారం ఈ సినిమా 4.7 కోట్ల రూపాయల కి పైగా వసూళ్లు రాబట్టింది. దంగల్, కేజీఎఫ్ 2, బాహుబలి 2 చిత్రాలని క్రాస్ చేసిన ఈ చిత్రం బాలీవుడ్ లో సెన్సేషన్ క్రియేట్ చేయడం జరిగింది. అయితే జవాన్ నుండి గట్టి పోటీ ఉండటం తో కలెక్షన్స్ తగ్గినట్లు కనబడుతోంది. జవాన్ చిత్రం బాలీవుడ్ లో ఆల్ టైమ్ రికార్డు లు క్రియేట్ చేస్తుండటం తో గదర్ 2 ను కూడా బ్రేక్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# లియో అప్‌డేట్.. డైరెక్టర్ పై ఫ్యాన్స్ అసంతృప్తి



తమిళ్ సూపర్ స్టార్ విజయ్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న లియో సినిమా విడుదలకు సిద్ధం అవుతోంది. దసరా కానుకగా వచ్చే నెలలో విడుదల కాబోతున్న ఈ సినిమా ఫైనల్ ఎడిటింగ్ పూర్తి అయిందని, సెన్సార్ కార్యక్రమాలకు ఈ సినిమాను పంపించేందుకు గాను ఏర్పాట్లు చేస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. ఈ సమయంలోనే లియో సినిమా రన్ టైమ్ ను 2 గంటల 39 నిమిషాలకు ఫిక్స్ చేసినట్లుగా తెలుస్తోంది. లోకేష్ కనగరాజ్ గత చిత్రాలు విక్రమ్ మరియు మాస్టర్ లు మూడు గంటల నిడివి తో వచ్చాయి. కానీ లియో మాత్రం 20 నిమిషాలు తక్కువ నిడివితో రాబోతున్న నేపథ్యంలో విజయ్ ఫ్యాన్స్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విజయ్ సినిమా నిడివి మూడు గంటలు ఉంటేనే తమ అభిమాన హీరో ను ఎక్కువ సమయం చూసుకునే వీలు ఉంటుందని భావిస్తున్నారు. కానీ లోకేష్ కనగరాజ్ ఆ అవకాశం లేకుండా తక్కువ నిడివితో సినిమా ను తీసుకు రాబోతున్నాడు అని పెదవి విరుస్తున్నారు. లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ నుండి రాబోతున్న లియో లో ఎన్నో సర్ ప్రైజ్ లు ఉండటం ఖాయం. అన్ని సర్ ప్రైజ్ లను కూడా 2 గంటల 39 నిమిషాల రన్ టైమ్ లో చూపించగలరా అంటూ కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విజయ్ హీరోగా త్రిష హీరోయిన్ గా చాలా కాలం తర్వాత కలిసి నటించడం వల్ల అంచనాలు భారీగా ఉన్నాయి. అనిరుధ్ అందించిన ఈ సినిమా పాటలకు మంచి రెస్పాన్స్ దక్కుతుందని మేకర్స్ నమ్మకంగా ఉన్నారు.

# అఖండ రేంజ్‌లోనే స్కంద..



దర్శకుడు బోయపాటికి ఓ మార్క్ ఉంటుంది. తన సినిమాల్లో కచ్చితంగా ఎమోషనల్ అండ్ యాక్షన్.. రెండిటినీ బ్యాలెన్స్ చేస్తూ తెరకెక్కిస్తుంటారు. పవర్ ఫుల్ డైలాగ్స్, పవర్ ఫుల్ యాంబియన్స్, హీరో యాటిట్యూడ్, బలమైన రౌడీలు, అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్.. మొత్తంగా హై ఓల్టేజ్ యాక్షన్ అండ్ మాస్ ఎంటర్ టైనర్ తో.. మాస్ ఆడియెన్స్‌కు కావాల్సినంత ఫుల్ మీల్స్ పెడతారు. అయితే ఇప్పుడు ఆయన నుంచి అఖండ లాంటి భారీ బ్లక్ బాస్టర్ హిట్ తర్వాత రాబోతున్న చిత్రం స్కంద. ఈ చిత్రం మరో ఆరు రోజుల్లో గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. సెప్టెంబర్ 28న రిలీజ్ కానుంది. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేనితో బోయపాటి ఈ చిత్రాన్ని చేశారు. ఈ చిత్రంపై మొదటి నుంచి భారీ అంచనాలే ఉన్నాయి. టైటిల్, టీజర్ అన్నీ మంచి రెస్పాన్స్ ను తెచ్చుకున్నాయి. ట్రైలర్ కూడా రొటీన్ స్టట్కల్ లోనే ఉన్నా పవర్ ఫుల్ గానే సాగింది. అలాగే ఈ సినిమాకు అఖండ చిత్రానికి కాస్త పోలీకలు కనిపిస్తున్నాయి. స్కంద ట్రైలర్‌లో రామ్ పక్కా మాస్ అవతార్ సినీ ప్రియులు, అభిమానులకు బాగా ఆకట్టుకున్నాయి. ప్రచార చిత్రాలన్ని చూస్తే.. బోయపాటి మార్క్ పక్కా కనిపించింది. దీనికి రామ్ ర్యాంపేజ్ యాక్షన్ తోడవ్వడం వల్ల సినిమాలో రామ్ పాత్ర ఎంతటి మాస్ రేంజ్ లో ఉండబోతుందో అర్థమైపోయింది. మొత్తంగా బోయపాటి మార్క్ యాక్షన్... అఖండ సహా ఇతర చిత్రాలు ఎలా ఉంటాయో.. స్కంద కూడా అలానే ఫ్యామిలీ డ్రామా ఇతర కమర్షియల్ హంగులతో పక్కా హై ఓల్టేజ్ యాక్షన్ సినిమా ఉండబోతుందని దాదాపుగా స్పష్టమవుతోంది. ఇక ఈ స్కంద సినిమా ఫుల్ రన్ టైమ్ 167 నిమిషాలు. అంటే 2 గంటల 47 నిమిషాలు. అఖండది కూడా సేమ్ ఇదే రన్ టైమ్. 167 నిమిషాలే. ఇకపోతే అఖండలో బాలయ్య ద్విపాత్రాభినయంలో నటించగా.. అందులో అఖండ పాత్ర.. ఎంతగా హైలైట్ అయిందో తెలిసిన విషయమే. ఈ పాత్రలో బాలయ్య గెటప్, యాక్షన్, డైలాగ్స్.. ప్రతీది సినిమాకే హైలైట్ గా నిలవడంతో పాటు సినిమా సక్సెస్ అవ్వడంలో కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు స్కందలో కూడా రామ్ పోతినేని సెకండ్ లుక్.. మాస్ అవతార్ రోల్ అలానే కనిపిస్తోంది. అతడు విలన్లపై ఊరమాస్ గా విరుచుకుపడుతూ భయపెట్టేది చూస్తుంటే... ఈ పాత్రే సినిమాకు హైలైట్ అవ్వడబోతుందని అర్థమవుతోంది. అచ్చం అఖండలానే ఇంటెన్స్ యాక్షన్ ఎపిసోడ్స్ తో సాగుతుందని తెలుస్తోంది. ఇకపోతే తమన్ మ్యూజిక్ అందించిన పాటలకు కూడా మంచి రెస్పాన్సే వచ్చింది. మొత్తంగా అఖండ తరహాలో.. స్కందలోనూ హై మూమెంట్స్, పవర్ ఫుల్ గా రామ్ సెకండ్ లుక్, ఎమోషన్స్, ఇతర ఇంటెన్స్ యాక్షన్ ఎపిసోడ్స్?, సాంగ్స్ అన్ని ఉన్నట్లు కనిపిస్తోంది. అలాగే బోయపాటి కూడా సినిమా ఔట్ పుట్ పై ఫుల్ కాన్ఫిడెంట్ గా కనిపిస్తున్నారు.

# క్రాస్ రోడ్స్ లో "7/జి బృందావన కాలనీ" కి సాలిడ్ రెస్పాన్స్.!




టాలీవుడ్ గత ఏడాది స్టార్ట్ అయ్యిన రీ రిలీజ్ ట్రెండ్ లో అయితే లేటెస్ట్ గా రీ రిలీజ్ కి వచ్చిన ఓ కల్ట్ క్లాసిక్ చిత్రం "7/జి బృందావన కాలనీ" కూడా ఒకటి. యంగ్ హీరో రవికృష్ణ హీరోగా సోనియా అగర్వాల్ హీరోయిన్ గా వెర్సటైల్ దర్శకుడు సెల్వరాఘవన్ తెరకెక్కించిన ఈ చిత్రం అప్పట్లో సెన్సేషనల్ హిట్ అయ్యింది. మరి ఈ చిత్రం మళ్ళీ ఇన్నాళ్ళకి రీరిలీజ్ కి తీసుకురాగా ఈ చిత్రానికి తెలుగు స్టేట్స్ లో మంచి రెస్పాన్స్ వచ్చింది.మరి మెయిన్ గా మాస్ థియేటర్స్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో అయితే సినిమా మార్నింగ్ షో నుంచే సాలిడ్ రెస్పాన్స్ నమోదు అయ్యింది. దీనితో మేకర్స్ కూడా ఈ సినిమా రెస్పాన్స్ ని ఆడియెన్స్ కి షేర్ చేసుకున్నారు. థియేటర్స్ లో మళ్ళీ ఇన్నాళ్ళకి చాలా ఎంజాయ్ చేస్తూ సినిమా పాటలు సీన్స్ ని ఓ రేంజ్ లో ఎంజాయ్ చేస్తున్నారు. ఇక ఈ చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించారు. అలాగే ఏ ఎం రత్నం నిర్మాణం వహించిన సంగతి తెలిసిందే.

# నయనతార నెక్ట్స్ మూవీకి జీరో కట్స్ తో ఎ సర్టిఫికేట్




లేడీ సూపర్ స్టార్ నయనతార యొక్క తాజా చిత్రం, షారుఖ్ ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన జవాన్ బాక్సాఫీస్ సెన్సేషన్‌గా మారింది. 1000 కోట్ల రూపాయల గ్రాస్ వసూళ్లు రాబట్టింది. అట్లీ ఈ బ్లాక్ బస్టర్ కి దర్శకత్వం వహించాడు. మరో లేటెస్ట్ న్యూస్ ఏంటంటే, నయనతార యొక్క రాబోయే తమిళ చిత్రం ఇరైవన్, సెప్టెంబర్ 28, 2023న థియేటర్లలో విడుదల చేయడానికి షెడ్యూల్ చేయబడింది.తాజాగా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. ఇది ఎటువంటి కట్స్ లేకుండా ఎ సర్టిఫికేట్ పొందింది. దర్శకుడు అహ్మద్ హెల్మ్ చేసిన ఈ సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ కి యువన్ శంకర్ రాజా సంగీతం అందించగా, ప్యాషన్ స్టూడియోస్ బ్యానర్‌పై నిర్మించడం జరిగింది.

# కరీనా కపూర్ జానే జాన్ టాక్ ఏంటి..?



బాలీవుడ్ బ్యూటీ కరీనా కపూర్ తన ఫస్ట్ ఓటీటీ మూవీ జానే జాన్. సునయ్ ఘోష్ డైరెక్ట్ చేసిన ఈ సినిమా జపాన్ నావెల్ డివోషన్ ఆఫ్ సస్పెక్ట్ ఎక్స్ స్ఫూర్తితో తెరకెక్కింది. ఈ సినిమాలో జైదీప్ అహ్లావత్, కరీనా కపూర్, విజయ్ వర్మ నటించారు. అయితే ఆల్రెడీ మలయాళ డైరెక్టర్ జీతూ జోసెఫ్ ఆ జపాన్ మూవీ డివోషన్ ఆఫ్ సస్పెక్ట్ ఎక్స్ తోనే దృశ్యం సినిమా చేశాడు. దృశ్యం 1 మాత్రమే కాదు దృశ్యం 2 ని కూడా ఆయన తెరకెక్కించారు. మోహన్ లాల్ లీడ్ రోల్ లో దృశ్యం 1, 2 సినిమాలు సౌత్ ఆడియన్స్ ని మాత్రమే కాదు హిందీ ప్రేక్షకులను మెప్పించాయి. ఇక ఇప్పుడు ఆ సినిమాలు స్ఫూర్తిగా పొందిన చేసిన జానే జాన్ సినిమాను చూసి ప్రేక్షకులు దృశ్యం ని రిలేట్ చేసుకునే అవకాశం ఉంది. జానే జాన్ సినిమా కథ అదే అయినా ఇందులో దర్శకుడు కొన్ని మార్పులతో కొత్తగా సెటప్ చేశాడు. సినిమాలో హైలైట్స్ ఇవే జానే జాన్ సినిమా క్రైం మిస్టరీని త్వరగానే రివీల్ చేసి ఆడియన్స్ ని మొదటి నుంచి సినిమాకు ఎంగేజ్ అయ్యేలా చేస్తుంది. అయితే డ్రామా ఎక్కువవడం వల్ల కాస్త ఇబ్బందిగా అనిపిస్తుంది. జైదీప్ తన పెర్ఫార్మెన్స్ తో మెప్పించాడు. అతని పాత్ర సినిమాకు బలం అనిపిస్తుంది. కరీనా కపూర్ కూడా తన నటనతో మెప్పించింది. విజయ్ పోలీస్ పాత్రలో పర్వాలేదు అనిపించాడు. సినిమాలో లోపాలను పక్కన పెడితే జానే జాన్ ఓకే అనేలా ఉంది. నరేషన్ స్లో అవడం వల్ల ట్విస్ట్ లో పెద్దగా ఇంప్యాక్ట్ కలిగించదు. సినిమా చూస్తున్నంత సేపు దృశ్యం సినిమా గుర్తుకొస్తుంది. అయితే కొత్త పాత్రలు కొత్త తారలు సినిమాలు మరో థ్రిల్ కలిగిస్తాయి. ఓటీటీ ఆడియన్స్ కు ఈ వీకెండ్ కు జానే జాన్ మంచి ఎంటర్టైనింగ్ అందిస్తుందని చెప్పొచ్చు. దృశ్యం తరహా సినిమాలు ఇష్టపడే వారికి ఈ సినిమా నచ్చే అవకాశం ఉంది. మన దగ్గర కన్నా ఓటీటీ సినిమాలను బాలీవుడ్ ఆడియన్స్ ఎక్కువ చూస్తారు. కాబట్టి జానే జాన్ సినిమాకు ఈ పాజిటివ్ టాక్ మూవీని ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువయ్యేలా చేస్తుందని చెప్పొచ్చు. కరీనా కపూర్ మొదటి ఓటీటీ మూవీ పాజిటివ్ టాక్ తెచ్చుకోవడం ఆమె ఫ్యాన్స్ కి ఫుల్ జోష్ అందిస్తుంది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.